Truth of News

సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

irspublications12@gmail.com

ఆదివారం 15 సెప్టెంబర్ 2024 | విజయవాడ | సంపుటి: 01 - సంచిక : 96 | పేజీలు : 12 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



'దేవర' టికెట్ రేట్ల పెంపు

## రాబోయే ఎన్నికలే జమ్మూ కాశ్మీర్ భవిష్యత్తును నిర్ణయిస్తాయి



జమ్మూ-సూర్య వాస్తవం

జమ్మూ అండ్ కాశ్మీర్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ రాష్ట్రంలో మూడు దశల్లో (సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1 తేదీల్లో) జరగనున్నాయి. ఆ రాష్ట్రంలో దాదాపు పదేళ్ల తర్వాత ఎన్నికలు జరగనుండడంతో ఈ అసెంబ్లీ ఎన్నికలు కీలకంగా మారాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ శనివారం జమ్మూకాశ్మీర్‌లో పర్యటించారు. ఈ ఎన్నికలే జమ్మూ కాశ్మీర్ భవిష్యత్తుని నిర్ణయస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. శనివారం జమ్మూ అండ్ కాశ్మీర్‌లో దోడాలో జరిగిన బహిరంగ సభలో మోడీ మాట్లాడుతూ.. 'మేము జమ్మూ అండ్ కాశ్మీర్‌ని పర్యాటకులకు స్వర్గధామంగా, ఉగ్రవాద రహిత ప్రాంతంగా మార్చడానికి కట్టుబడి ఉన్నాము. జమ్మూ కాశ్మీర్ భవిష్యత్తులో గ్లోబల్ ఫిల్మ్స్‌కి అనుకూలంగా ఉంటుంది. ఇక్కడికి చేరుకోవాలనుకున్న వారికి త్వరలోనే ఢిల్లీ నుండి శ్రీనగర్‌కి నేరుగా రైలు ఉంటుంది' అని ఆయన అన్నారు. ఈ సభలో గాంధీలను, అబ్దుల్లాలను, ముఫ్తీలను ఆయన లక్ష్యంగా చేసుకుని

- మిగతా 2లో..

## సీతారాం ఏచూరికి అంతిమ వీడ్కోలు



న్యూఢిల్లీ-సూర్య వాస్తవం

కామ్రేడ్ సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులు వైద్య పరిశోధన కోసం ఆయన భౌతికకాయాన్ని దానం చేశారు. దీనికి సంబంధించిన పత్రాలపై వారు సంతకం చేసి, సీతారాం మృతదేహాన్ని ఎయిమ్స్ హాస్పిటల్ కు అప్పగించారు. కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి భౌతికకాయం తిరిగి ఎయిమ్స్ కి చేరుకున్నది. ఎయిమ్స్ వద్దకు చేరుకున్న కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు, వివిధ పార్టీల నాయకులు, అ భి మా న ు ల ు సీతారాం ఏచూరికి ఆఖరి సల్యూట్ చేసి కన్నీటి వీడ్కోలు పలికారు. కమ్యూనిస్టు యోధుడు సీతారాం

- మిగతా 2లో..

# విరాళాల వ్యూహాలు



విజయవాడ-సూర్య వాస్తవం

సీఎం చంద్రబాబును కలవాలి? తమ కోసం చెప్పుకోవాలంటే ఎవరికైనా కుదురుతుందా? సాధారణ పరిస్థితుల్లో సీఎంను కలవాలంటే చాలా తతంగమే ఉంటుంది. అదే వరద బాధితులకు విరాళిస్తామంటే ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ ఇట్టే లభిస్తుంది. పుణ్యం, పురుషార్థం రెండూ దక్కుతుండటంతో చాలా మంది వ్యాపార, పారిశ్రామిక దిగ్గజాలు, మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు ఇచ్చేందుకు పోటీ పడుతున్నారు. విజయవాడ వరద బాధితులను ఆదుకోవాలని సీఎం చంద్రబాబు పిలుపునకు చాలా మంది స్పందిస్తున్నారు. ఇందులో కొద్ది మంది ముఖ్యమంత్రిని కలవడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలిచ్చేందుకంటూ మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, వైసీపీ ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ వంటివారు సీఎం చంద్రబాబును ప్రత్యేకంగా కలిశారు. అదేవిధంగా కొందరు పారిశ్రామిక దిగ్గజాలు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విరాళాల చెక్కులిచ్చారు. గత ప్రభుత్వంతో సన్నిహితంగా మెలిగిన వారు కూడా ఇప్పుడు చంద్రబాబు అనుగ్రహం కోసం ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి వారు విరాళాలివ్వడాన్ని అనుకూలంగా మార్చుకుంటున్నట్లు చెబుతున్నారు. సాధారణంగా ముఖ్యమంత్రిని కలవాలంటే చాలా ప్రొసీజర్ పాటించాల్సి వుంది. కానీ, వరద బాధితులకు విరాళాలిసా _ మంటే వెంటనే సీఎం అపాయింట్ మెంట్ లభిస్తుండటంతో చెక్కులు పట్టుకుని ప్రత్యేకంగా వాలిపోతున్నారట వ్యాపార, పారిశ్రామికవేత్తలు. ఇక ఇదే సమయంలో కొందరు మాజీ నేతలు సైతం టీడీపీలో చేరేందుకు ఉత్సాహం చూపిస్తూ చంద్రబాబును కలుస్తున్నట్లు చెబుతున్నారు. వైసీపీకి చెందిన మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ కూడా సీఎం చంద్రబాబును చెక్కుల ద్వారా కలవడం ఇలా వ్యూహమే నంటున్నారు. మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు ప్రస్తుతం వైసీపీలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచి ఆయన టీడీపీలోకి వస్తారనే ప్రచారం ఉంది. ఎన్నికల ఫలితాల తర్వాత టీడీపీలో పునరాగమనానికి ఆయన చాలా ప్రయత్నాలు చేస్తున్నారంటున్నారు. అయితే ఆయన రాకను ప్రకాశం జిల్లా టీడీపీ నేతలు అడ్డుకుంటున్నట్లు చెబుతున్నారు.

తన వ్యాపార అవసరాల కోసం వైసీపీలోకి వెళ్లిన శిద్ధా గత ప్రభుత్వంలో తమ వ్యాపారాలు దెబ్బతీసేలా పావులు కదిపారని అధినేత చంద్రబాబుకు ఫిర్యాదు చేశారట ప్రకాశం నేతలు. దీంతో కలుస్తానని శిద్ధా అపాయింట్ మెంట్ అడిగినా చంద్రబాబు అంగీకరించలేదని చెబుతున్నారు. అయితే ఎలాగైనా చంద్రబాబు అనుగ్రహం సంపాదించాలని భావించిన శిద్ధా.. పట్టు వదలని విక్రమార్కుడిలా ప్రయత్నిస్తూనే ఉన్నట్లు చెబుతున్నారు .ఇందులో భాగంగానే వరద బాధితులకు విరాళాలివ్వడానికని పేరు పెట్టి సీఎం చంద్రబాబును కలిసినట్లు చెబుతున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు.. మాజీ మంత్రి శిద్ధాను కుశల ప్రశ్నలు వేయడంతో తనపై అధినేతకు కోపం లేదని ఊపిరి పీల్చుకున్నట్లు చెబుతున్నారు. జిల్లా నేతలు వద్దన్నా.. గట్టిగా ప్రయత్నించి పసుపు కండువా కప్పుకోవాలని ప్లాన్ చేస్తున్నట్లు చెబుతున్నారు. ఇదే విధంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ కూడా టీడీపీలో చేరాలనే ప్లాన్ తో కొద్ది రోజుల క్రితం తన పదవికి వైసీపీకి రాజీనామా చేశారు. అయితే సీఎం చంద్రబాబును కలిసే అవకాశం ఇంతవరకు రాకపోవడంతో వెయిటింగ్ లోనే ఉన్నారట కర్రి పద్మశ్రీ. ఆమె కూడా ఇప్పుడు వరద బాధితులకు విరాళం ప్రకటించి? సీఎంను కలిశారంటున్నారు.

ఇలా గత ప్రభుత్వంలో చక్రం తిప్పిన నేతలు? పారిశ్రామిక, వ్యాపార దిగ్గజాలు సీఎం చంద్రబాబు అనుగ్రహం కోసం చెక్కుల ద్వారా చక్కని ప్లాన్ వేసుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. చెక్కులు ఇవ్వడం ద్వారా తమ ఉదారత చాటుకోవడమే కాకుండా చంద్రబాబు దృష్టిలో పడి తమపై వ్యతిరేకత పెరగకుండా చూసుకోవాలని చాలా మంది ప్రయత్నిస్తున్నట్లు చెబుతున్నారు. కొంతకాలంగా టీడీపీ నేతల ఆగ్రహాన్ని చవిచూస్తున్న మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు వంటి బిజినెస్ మ్యాన్ కమ్ పొలిటీషియన్స్ మాత్రం పక్కా వ్యూహంతో చంద్రబాబును కలిసినట్టు చెబుతున్నారు. మొత్తానికి వరద బాధితులకు విరాళాలివ్వడమనే టాస్క్ టీడీపీలోకి వెళ్లాలని.. ఆ పార్టీతో సత్సంబంధాలు కోరుకుంటున్న వారికి చక్కని అవకాశంగా మారిందని అంటున్నారు.

## పరిశీలకులుగా ముగ్గురు కాంగ్రెస్ సీనియర్ నేతలు



న్యూఢిల్లీ -సూర్య వాస్తవం

హర్యానా అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో హర్యానా ఎన్నికలకు రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, ఆ పార్టీ సీనియర్ నేతలు అజరు మాకేన్, ప్రతాప్‌సింగ్ బజ్వాలను ఎఐసిసి సీనియర్ పరిశీలకులుగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నియమించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ శనివారం అధికారిక ప్రకటనలో పేర్కొంది. హర్యానాలో అక్టోబర్ 5న ఎన్నికలు జరగనున్నాయి. ఆ రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 90 స్థానాల్లో 89 కాంగ్రెస్, ఒక్క స్థానానికి సిపిఐ(ఎం) పోటీ చేస్తోంది. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఆప్ పార్టీతో చర్చలు జరిగింది. సీట్లు సర్దుబాటు చేసుకుని ఉమ్మడిగా పోటీ చేయాలనుకున్నా.. ఈ రెండు పార్టీల మధ్య చర్చలు విఫలమై.. సీట్ల ఒప్పందం కుదరలేదు. దీంతో కాంగ్రెస్.. మిత్రపక్ష పార్టీ సిపిఐ(ఎం)లే కలిసి

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

### జూన్ నాటికి విజయవాడ

# విమానాశ్రయ విస్తరణ పనులు

### కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

గన్నవరం-సూర్య వాస్తవం

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అధికారులను ఆదేశించారు. కృష్ణా జిల్లా గన్నవరం విమానాశ్రయం విశిష్ట అతిథుల భవనంలోని కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, అనకాపల్లి ఎంపి సిఎం రమేష్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, సాధారణ పరిపాలన విభాగం ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్, జాయింట్



కలెక్టర్ గీతాంజలి శర్మ, ఇతర అధికారులతో కలిసి విజయవాడ విమానాశ్రయ విస్తరణ అభివృద్ధి పనుల పురోగతిపై ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ

- మిగతా 12లో..

## మంకీపాక్స్‌కు తొలి వ్యాక్సిన్

### - డబ్ల్యూహెచ్‌ఓ ఆమోద ముద్ర




ఆఫ్రికా-సూర్య వాస్తవం

ఆఫ్రికా దేశాల్లో కలకలం సృష్టిస్తున్న మంకీపాక్స్ వైరస్‌కు తొలి వ్యాక్సిన్ ఎంవిఎ-బిఎన్ కు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఆమోద ముద్ర వేసింది. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్‌ను అత్యవసరమైన కమ్యూనిటీల్లో ఇవ్వడానికి చూస్తున్నారు. తమ ప్రీ క్వాలిఫికేషన్ జాబితాలో ఈ వ్యాక్సిన్‌ను

- మిగతా 2లో..

## రాబోయే ఎన్నికలే జమ్మూ కాశ్మీర్
# భవిష్యత్తును నిర్ణయిస్తాయి

(మొదటి పేజీ తరువాయి)

విమర్శనాస్త్రాలు విసిరారు. రాజవంశాల రాజకీయాలు జమ్మూకాశ్మీర్‌ని నాశనం చేశాయని మోడీ విమర్శించారు. 'ఈ పార్టీ (కాంగ్రెస్, ఎన్‌సి, పిడిపి)లు గత ఏడు దశాబ్దాలుగా జమ్మూకాశ్మీర్‌లో వేర్పాటువాదాన్ని, తీవ్రవాదాన్ని తమ దుకణాలను నడిపేందుకు మాత్రమే ప్రచారం చేశాయి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం మాత్రమే తీవ్రవాదాన్ని ప్రచారం చేశారు. వారు తమ సొంత బంధువులను మాత్రమే ప్రోత్సహించారు' అని ఆయన అన్నారు. కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి), పిడిపి మ్యానిఫెస్టోలను ప్రధాని విమర్శించారు. 'పాత రోజులు తిరిగి రావాలని కోరుకునే ఇతర పార్టీల మేనిఫెస్టోలను, తాజాగా విడుదల చేసిన బిజెపి మేనిఫెస్టో (సంకల్ప పాత్ర) మధ్య తేడాలను ప్రజలు గమనించాలి. ఇతర పార్టీల మేనిఫెస్టోలు ఆర్టికల్ 370 రద్దు చేయాలని, పహారీలు, గుజార్లు, బకర్వాల్‌లకు రిజర్వేషన్లను వెనక్కి తీసుకోవాలని పిలుపునిస్తున్నాయి. అలాగే వాల్మీకులు, దళితుల ఓటు హక్కును కూడా ఇక్కడి న్యాయవాదులు లాగేసుకుంటున్నారు' అని మోడీ విమర్శించారు. రాజవంశాలు జమ్మూకాశ్మీర్ యొక్క ఉన్నత ఆకాంక్షలు, యువత కలలకు వ్యతిరేకంగా ఉన్నాయి. పరివార్‌వాద్ యువతను ముందుకు రానివ్వలేదు. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త యువ నాయకత్వాన్ని ముందుకు తీసుకురావడానికి తాను ప్రయత్నించినట్లు ప్రధాని చెప్పారు. దోడాకు రాంబన్, కిష్వార్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల నుంచి వచ్చిన బిజెపి కార్యకర్తలను ఉద్దేశించి మోడీ మాట్లాడుతూ.. 'ఎన్‌సి, పిడిపి, కాంగ్రెస్‌లు పంచాయతీ ఎన్నికలు నిర్వహించడంలో విఫలమయ్యాయి. 2000 తర్వాత బిజెపినే మొదటిసారిగా పంచాయతీ ఎన్నికలను నిర్వహించింది. బ్లాక్ డెవలప్ కౌన్సిల్, డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఎన్నికలు కూడా మొదటిసారిగా జరిగాయి. బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అట్టడుగుస్థాయికి చేరేలా చేసింది. మనమందరం సుసంపన్నమైన, సురక్షితమైన జమ్మూకాశ్మీర్‌ని నిర్మిద్దాం. ఇది నేను మీకు ఇస్తున్న హామీ' అని తెలిపారు. కిష్వార్ నియోజకవర్గం నుంచి తీవ్రవాద బాధితురాలు షాగిన్ పరిహార్‌ను బిజెపి పోటీకి దింపింది. ఆమె తల్లిదండ్రులిద్దరినీ ఉగ్రవాదులు చంపేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఆమె మా సాధనం అని మోడీ అన్నారు.

# ఆ మూడు రాష్ట్రాల్లో మోడీ పర్యటన

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** ప్రధాని మోడీ 15-17 వరకు జార?ండ్, గుజరాత్, ఒడిశా రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ రాష్ట్రాల్లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేయనున్నట్లు ప్రధాని కార్యాలయం వెల్లడించింది. సెప్టెంబర్ 15వ తేదీ ప్రధాని మోడీ జార?ండ్‌లో టాటానగర్ జంక్షన్ రైల్వే స్టేషన్‌లో టాటానగర్ పాట్నా వందేభారత్ రైలును ప్రారంభించినున్నారు. అలాగే ఆ రాష్ట్రంలో 660 కోట్లకు పైగా విలువైన పలు రైల్వే ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేసి జాతికి అంకితం చేయనున్నారు. 20వేల మందికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన- గ్రామీణ లబ్ధిదారులకు మంజూరు లేఖలను మోడీ పంపిణీ చేయనున్నారు. సెప్టెంబర్ 16న గుజరాత్‌లో పర్యటించనున్నారు. ప్రధానమంత్రి సూర్య గర్ మఫ్ట్ బిజిలి యోజన లబ్దిదారులతో మోడీ చర్చించనున్నారు. ఆ తర్వాత గుజరాత్‌లోని గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో 4వ గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ అండ్ ఎక్స్ పో (రీ ఇన్వెస్ట్)ను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత అహ్మదాబాద్‌లో మెట్రో రైలు ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. ఆ రాష్ట్రంలో 8 వేల కోట్లతో పలు అభివృద్ధికర ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. సెప్టెంబర్ 17 ఒడిశాలో పర్యటించనున్నారు. భువనేశ్వర్‌లో 3,800 కోట్ల ప్రాజెక్టులకు మోడీ శంకుస్థాపన చేయనున్నారు.

# పరిశీలకులుగా ముగ్గురు కాంగ్రెస్ సీనియర్ నేతలు

(మొదటి పేజీ తరువాయి)

పోటీ చేస్తున్నాయి. కాగా, హర్యానాలో గత పదేళ్లుగా బిజెపినే అధికారంలో ఉంది. అయితే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి ఎదురుగాలి వీచే అవకాశం కనిపిస్తోంది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 10 పార్లమెంటు స్థానాలకుగాను కాంగ్రెస్ ఐదు, బిజెపి ఐదు విజయం సాధించాయి. దీంతో కాంగ్రెస్ ఆ రాష్ట్రంలో కొంతమేర బలం పుంజుకుని బిజెపి ఢకొట్టేందుకు సిద్ధమైంది.

# మంకీపాక్స్‌కు తొలి వ్యాక్సిన్

(మొదటి పేజీ తరువాయి)

చేర్చినట్టు డబ్ల్యూహెచ్ఓ శుక్రవారం ప్రకటించింది. వ్యాక్సిన తయారీదారు బవేరియన్ నార్డిక్ అందచేసిన సమాచారం, యూరోపియన్ మెడిసిన్స్ ఏజెన్సీ ఇచ్చిన సమీక్ష ప్రాతిపదికన ప్రీ క్వాలిఫికేషన్ ప్రక్రియ చేపడతారు. వ్యాక్సిన్లను వేగంగా సమీకరించడం, పంపిణీ చేయడానికి ఉద్దేశించిందే ఈ ప్రీ క్వాలిఫికేషన్ ప్రక్రియ. ప్రస్తుతం చెలరేగుతున్న మంకీపాక్స్ వైరస్‌పై పోరాటంలో ఇది కీలక చర్య అని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అదనామ్ గెబ్రెయెసెస్ వ్యాఖ్యానించారు. అవసరమున్న అందరికీ సమానంగా పంపిణీ అయ్యేలా వ్యాక్సిన్ల ఉత్పత్తిని పెంచాల్సి వుందని ఆయన పిలుపిచ్చారు. ఈ వ్యాధిని అదుపు చేసేందుకు ఇతరత్రా చర్యలు తీసుకోవడంతో పాటూ ఈ వ్యాక్సిన్ వేయడం వల్ల ఇన్ఫెక్షన్లను నివారించడానికి దోహదపడుతుందని, సంక్రమణ నిలిచిపోతుందని, ప్రాణాలను కాపాడగలుగుతామని ఆయన పేర్కొన్నారు. నాలుగు వారాల తేడాలో రెండు డోసులుగా ఈ వ్యాక్సిన్‌ను అందచేస్తారు. 18ఏండ్లు పైబడిన వారికి మాత్రమే ప్రస్తుతం ఆమోదించారు. వైరస్ సోకడానికి ముందుగానే ఈ వ్యాక్సిన్ ఒక డోస్‌ను ఇచ్చినట్లైతే 76శాతం మేరకు రక్షణ కల్పించినట్లేనని ప్రస్తుతం అందుబాటులోని డేటా తెలియచేస్తోంది. ఇక రెండు డోసులు ఇస్తే 82శాతం మేరా సమర్ధవంతంగా పనిచేస్తుందని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది.

# సీతారాం ఏచూరికి అంతిమ వీడ్కోలు





(మొదటి పేజీ తరువాయి)

ఏచూరి భౌతిక కాయాన్ని శనివారం ఉదయం 11 గంటలకు ప్రజల సందర్శనార్థం వసంత్ కుంజ్‌లోని నివాసం నుండి మూడు దశాబ్దాలుగా పని చేసిన పార్టీ కేంద్ర కార్యాలయం ఎకెజి భవన్‌కు తరలించారు. దివంగత నేతకు నివాళులు అర్పించేందుకు కుటుంబ సభ్యులు, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు, పార్టీ శ్రేణులు, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, మేధావులు, వివిధ వర్గ, సంఘాల నాయకులు, ప్రజా ఉద్యమాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎకెజి భవన్‌కు చేరుకొని సీతారాంకు నివాళులర్పించేందుకు తరలివచ్చారు. ప్రముఖ చరిత్రకారిణి ప్రొఫెసర్ రొమిల్లా థాపర్, కాంగ్రెస్ నాయుకురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ నాయకులు జైరాం రమేష్, అజయ్ మాకెన్, రాజీవ్ శుక్లా తదితరులు నివాళులర్పించారు. ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు, ప్రముఖ రాజకీయ నాయకుడు శరద్ పవార్ ఏకేజీ భవన్‌కు వచ్చి సీతారాం ఏచూరికి నివాళులర్పించారు. కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, అస్సాం, బీహార్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీల సిపిఎం నేతలు సీతారాం ఏచూరి భౌతికకాయానికి నివాళులర్పించారు. మధ్యాహ్నం 3 గంటలకు ఎకెజి భవన్ నుంచి ఎయిమ్స్ వరకు అంతిమ యాత్ర సాగుతుంది. అనంతరం ఆయన కోరుకున్న విధంగా భౌతికకాయాన్ని ఎయిమ్స్‌కు కుటుంబ సభ్యులు అప్పగిస్తారు. ఎయిమ్స్ నుంచి జెఎన్‌యుకు తీసుకొచ్చి స్టూడెంట్స్ యూనియన్ హాలులో శుక్రవారం సాయంత్రం ఉంచారు. సాయంత్రం 4 గంటల వరకు జెఎన్‌యులో నివాళులర్పించే కార్యక్రమం కొనసాగింది. ఆ తరువాత ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రుల సందర్శనార్థం వసంత్ కుంజ్‌లోని నివాసానికి తరలించారు.

**ఏచూరికి నేపాల్ మాజీ ప్రధాని నివాళి**

ఢిల్లీలోని ఏకేజీ భవన్ లో సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి భౌతికకాయానికి నేపాల్ మాజీ ప్రధాని మాధవ్ కుమార్ నివాళులర్పించారు.

**ఉదయనిధి స్టాలిన్ నివాళి**

ఏకేజీ భవన్ లో ఉంచిన సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి భౌతికకాయానికి ఉదయనిధి స్టాలిన్, టి.ఆర్. బాలు, దయానిధి మారన్‌లతో కూడిన డిఎంకె సీనియర్ ప్రతినిధి బృందం ఎకెజి భవన్‌కు చేరుకుని కామ్రేడ్ సీతారాం ఏచూరికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు, సహచరులకు సంతాపం తెలిపారు.





- ఏకేజీ భవన్ లో ఉంచిన సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి భౌతికకాయానికి ఏపీ రాష్ట్ర కమిటీ తరుపున నివాళులర్పించారు. ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాస రావు, కేంద్ర కమిటీ సభ్యులు మధు, వెంకటేశ్వరరావు తదితరులు సీతారాం ఏచూరికి నివాళులర్పించారు.

# ప్రమాద రహిత రాష్ట్రంగా చర్యలు చేపడతాం

## - రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**ధర్మవరం-సూర్య వాస్తవం**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రమాదరహిత రాష్ట్రంగా మార్చేందుకు తప్పనిసరిగా గట్టి చర్యలు చేపడతామని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రజలకు తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం ధర్మవరం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మంత్రి పత్రిక సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం మొగలిఘాట్ లో జరిగిన సంఘటన చాలా బాధాకరమని 8 మృతి చెందడం 33 మందికి గాయపడడం పై వారు స్పందిస్తూ ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయలు, క్షతగాత్రులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసి కుటుంబాలను భవిష్యత్తులో కూడా ఆదుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గంలో అధికంగా ప్రమాదాలు జరిగే చోటును గుర్తించి ఒక ప్రత్యేకమైన చర్యల ద్వారా ప్రమాదాలు జరగకుండా చూస్తామని తెలిపారు. నేడు ఆర్టీసీ ఎంతో కుదేలుకు గురైందని, గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేసిన కార్మికులు ఉద్యోగుల సమస్యలు ఎప్పుడూ కూడా తీర్చలేకపోయారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో 1400 బస్సులను కొనుగోలు చేయడం జరిగిందని ప్రస్తుతం 600 బస్సులు నడుపుతున్నామని, మిగిలినవి త్వరలో నడుపుతామని తెలిపారు. అంతేకాకుండా అతి త్వరలో ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సంస్థ ద్వారా నడపడం జరుగుతుందని, చేతివృత్తులు తదితర వృత్తుల వారిని కి ఉపాధి కల్పన కల్పిస్తామని, ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న అన్న క్యాంటీన్ ని ఇప్పటికే నూరు కేంద్రాలలో ప్రారంభించామని, మరికొన్ని కేంద్రాలను కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మతిస్థిమితం లేకుండా ఎన్డీఏ ప్రభుత్వం పై బురద చల్లడం ఇకనైనా మానుకోవాలని. ఐదు సంవత్సరాలలో చేయని ప్రజా సమస్యల పరిష్కారాన్ని మూడు నెలలలో ఇప్పటికే పెన్షన్ రూపంలో మాట నిలబెట్టుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా అతి త్వరలో రాష్ట్రంలోని మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సర్వీసును తప్పకుండా ప్రవేశపెడతామని తెలిపారు. తదుపరి విజయవాడలో ఇటీవల వరదలతో దాదాపు 3 లక్షల మంది ఆశ్రయము లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, వారికి ప్రభుత్వం కూడా అహర్నిశలు కృషి చేస్తూ ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ,ఉన్నతాధికారులు కూడా కష్టపడి పని చేస్తున్నారని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలలో తాము ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోను తప్పకుండా పరిష్కరించి అమలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాల రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Truth of News
సూర్య
http://www.suryavastavam.in
వాస్తవం

## సంపాదకీయం

# రాహుల్ గ్రాఫ్ పెరుగుతోందా..!

పొలిటికల్ సెన్సేషన్. ఫైర్ బ్రాండ్ పాలిటిక్స్‌కు కేరాఫ్. అతని ప్రతి మాట ఇప్పుడో పెద్ద సంచలనం. తానిచ్చే ప్రతి స్టేట్‌మెంట్ చర్చనీయాంశమే. గడ్డుకాలం అయిపోయింది. సీన్ మారింది. ఇప్పుడు రాహుల్ గాంధీ మాట్లాడే ప్రతీమాటకు బీజేపీ ఆలోచించి సమాధానం చెప్పే పరిస్థితి వచ్చేసింది. ఒకప్పుడు రాహుల్ ఏ కామెంట్ చేసినా లైట్ తీసుకున్న కమలనాథులు ఇప్పుడు ప్రతీ చిన్న మాటకు కౌంటర్ ఇవ్వడం లేకపోతే సంజాయిషీ ఇచ్చుకుంటున్నారు. అంతలా కమలం పార్టీ కళ్లలో నలుసులా మారారు రాహుల్ గాంధీ. అమెరికా పర్యటనలో రాహుల్ చేసిన కామెంట్స్ దుమారం లేపుతున్నాయి. మోదీ, ఖీూ టార్గెట్‌గా విమర్శల దాడి పెంచుతున్నారు. మోదీ అంటే విద్వేషం లేదంటూనే మాటల బాణాలు ఎక్కుపెడుతున్నారు. యూఎస్ టూర్‌లో రాహుల్ చేస్తున్న వ్యాఖ్యలు కాంట్రవర్సీ అవుతున్నాయి. సిక్కులు భారతదేశంలో తలపాగా పెట్టుకోవడానికి, గురుద్వారాకు వెళ్లడానికి అనుమతించబోతున్నారా లేదా అనేదానిపై పోరాటం అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం సిక్కులకే కాదు, అన్ని మతాలకు సంబంధించిన విషయమంటూ కామెంట్ చేశారు రాహుల్.2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత పీఎం మోదీ పట్ల ఉన్న భయం పోయిందంటున్నారు రాహుల్. ఎన్నికల తర్వాత ఏదో మార్పు వచ్చిందని.. అంతకముందు ప్రధాని మోదీ భయానక వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రయత్నించారన్నారు. వివిధ ఏజెన్సీలు, మీడియా, ఐటీ చిన్న, మధ్య తరహా వ్యాపారాల్లో కూడా భయాన్ని కల్పించే ప్రయత్నం జరిగిందన్నారు. కానీ అవేమీ పని చేయలేదని.. అందరిలో భయం మాయమైందంటున్నారు. మోదీ ప్రభావం తగ్గిపోయిందని.. 56 ఇంచుల ఛాతీ, దేవుడితో ప్రత్యక్ష సంబంధం అంతా పోయిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు రాహుల్ గాంధీ.రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ సీరియస్‌గా రియాక్ట్ అవుతోంది. విదేశీ గడ్డపై భారత్ పరువు తీసేందుకు రాహుల్ ప్రయత్నిస్తున్నారని.. సిక్కుల ఊచకోతకు ఎవరు కారణమో రాహుల్ సమాధానం చెప్పాలంటూ ప్రశ్నిస్తోంది. లోక్‌సభలో ప్రతిపక్ష హోదాలో ఉన్న రాహుల్ బాధ్యతాయుతంగా మాట్లాడటం నేర్చుకోవాలంటూ సూచిస్తున్నారు కమలనాథులు.సార్వత్రిక ఎన్నికల ప్రక్రియపై కూడా విమర్శలు చేశారు రాహుల్. ఎన్నికలు పారదర్శకంగా జరిగినట్లు తాను భావించట్లేదని.. ఫేర్ ఎలక్షన్ జరిగితే బీజేపీకి 240 సీట్లు కూడా వచ్చేవి కావంటున్నారు రాహుల్. ఆర్థిక అండతో పాటు ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఏం కావాలో అదే చేసిందని.. తమ బ్యాంకు అకౌంట్లను సీజ్ చేసి ప్రచారంపై దెబ్బ కొట్టే ప్రయత్నం చేశారన్నారు రాహుల్. రిజర్వేషన్ల రద్దు వ్యవహారం కాంగ్రెస్ పార్టీ నిర్ణయమేననే చర్చకు తావిచ్చినట్టయింది. రిజర్వేషన్ల కొనసాగింపుపై తన విధానపరమైన నిర్ణయం ఏమిటో రాహుల్ గా?ంధీ చెప్పకనే చెప్పారనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఇది- దేశ సామాజిక సమతౌల్యాన్ని దెబ్బ తీస్తుందని, రిజర్వేషన్ల వల్ల లబ్ది పొందుతున్న వారి విస్తృత ప్రయోజనాలకు విఘాతంలా పరిణమిస్తుందనే ఆందోళనలకు తెర తీసినట్టయింది. జాతీయ స్థాయిలో పలు రాజకీయ పార్టీలు దీనిపై స్పందించాయి. రాహుల్ వ్యాఖ్యలను తప్పుపట్టాయి. నిజానికి- రిజర్వేషన్లతో కాంగ్రెస్ పార్టీకి సంక్లిష్టమైన సంబంధం ఉంది. రిజర్వేషన్లను అమలు చేసే విషయంలో తరచుగా అట్టడుగు వర్గాల ఛాంపియన్‌గా నిలుస్తుంటుంది. చరిత్రను నిశితంగా పరిశీలించగలిగితే మాత్రం కొన్ని లోపాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయనడంలో సందేహాలు అక్కర్లేదు. వైసీపీలో యాంకర్ శ్యామలకు కీలక పదవి: రోజాతో సమాన హోదా రిజర్వేషన్ల విషయంలో పార్టీ వ్యవస్థాపకుడు, తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ విస్తృతమైన ప్రయోజనాలను అమలు చేయడానికి వెనుకాడారు. అనంతరం ఇందిరా గాంధీ పదవీకాలం కూడా కీలకమైన రిజర్వేషన్ల విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించారనే అభిప్రాయాలు ఉన్నాయి. మాజీ ప్రధాని, రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ ఓబీసీలను మూర్ఖులుగా అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.అగ్రరాజ్యం అమెరికాకు వెళ్లిన రాహుల్.. ఔఖీఎల మీటింగ్‌లో బీజేపీ తీరుపై తీవ్రస్థాయి విమర్శలు చేస్తున్నారు. రోజురోజుకు పెరుగుతోన్న రాహుల్ గ్రాఫ్.. ఔఖీఎల్లో వస్తున్న స్పందన చూసి బీజేపీ నేతలు తట్టుకోలేకపోతున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.

రాహుల్ ప్రతి మాటలో నిజం ఉందని.. బీజేపీ వ్యవస్థలను నాశనం చేసిందని.. దేశాన్ని ఆగం పట్టించిందని ఘాటుకు కౌంటర్ ఇస్తోంది హస్తం పార్టీ. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ యూఎస్ టూర్‌లో చేసిన వ్యాఖ్యలు బీజేపీ వర్సెస్ కాంగ్రెస్‌గా డైలాగ్‌వార్‌కు తెరదీశాయి. ఇది ఎటు టర్న్ తీసుకుంటుందోనన్న చర్చ జరుగుతోంది.అమెరికా పర్యటనలోఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ భారత్ దేశంలో రిజర్వేషన్ల విషయంతో పాటు పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు మండిపడుతున్నారు. విదేశాల్లో భారత్ కు వ్యతిరేకంగా మాట్లాడటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అమెరికాలో భారత దేశాన్ని కించపర్చేలా వ్యాఖ్యలు చేసిన రాహుల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాహుల్ వ్యాఖ్యలపై అమిత్ షా స్పందించారు.. దేశ వ్యతిరేక ప్రకటనలు చేయడం, దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులకు అండగా నిలవడం రాహుల్, కాంగ్రెస్ పార్టీ నేతలకు అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీకి ఒక విషయం స్పష్టం చేయాలని అనుకుంటున్నాను.. బీజేపీ ఉన్నంతకాలం దేశంలో రిజర్వేషన్లను ఎవరూ రద్దు చేయలేరు. అదేవిధంగా దేశ భద్రతతో ఆటలాడలేరని అమిత్ షా అన్నారు. రాహుల్ గాంధీ ప్రతీసారి దేశ భద్రతను ముప్పులో పడేస్తున్నారు. దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని అమిత్ షా అన్నారు. ప్రాంతీయ వాదం, మతం, భాష పరంగా చీలకలు తెచ్చే కాంగ్రెస్ రాజకీయాలను రాహుల్ ప్రకటన బయటపెట్టిందని అమిత్ షా అన్నారు.

# నయా స్ట్రాటజీతో జగన్

**కాకినాడ-సూర్య వాస్తవం**



రాజకీయాల్లో జగన్‌లా ఆలోచించడం వేరేవారికి సాధ్యం కాదు. ఇదే మాట ఆయన రాజకీయ ప్రత్యర్థులు, సొంత పార్టీ నేతలు కూడా చెబుతుంటారు. చంద్రబాబు అనేక సందర్భాల్లో ఈ మాట చెప్పారు. ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత వైసీపీ పనైపోయిందని అంతా అనుకున్నారు. కానీ.. జగన్ కొత్త స్ట్రాటజీతో ముందడుగు వేస్తున్నారు.ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ సారధ్యంలోని వైసీపీ ఘోర ఓటమిని చవిచూసింది. ఎవరూ ఊహించని ఫలితాల్ని వైసీపీ నేతలు చూశారు. 151 నుంచి 11 సీట్లకు వైసీపీ పడిపోయింది. దీంతో ఇక వైసీపీ పని అయిపోయింది.. ఆ పార్టీ మళ్లీ పైకి లేవడం కష్టం అని జగన్ రాజకీయ ప్రత్యర్థులు అనుకున్నట్టు వార్తలు వచ్చాయి. అటు వైసీపీ నేతలు, కేడర్ కూడా డీలా పడ్డారు. జగన్ కూడా డైలామాలో ఉన్నట్టు అనేక వార్తలు, విశ్లేషణలు వినిపించాయి. ఏపీలో తాజాగా కొన్ని ఘటనలు జరిగాయి. వాటి వెనక కారణాలు ఏమున్నా.. జగన్ మాత్రం తన స్టైల్‌లో ముందడుగు వేశారు. ఓటమి నుంచి తేరుకొని ప్రజల్లోకి వెళ్లారు. ఈ క్రమంలోనే మళ్లీ వైసీపీ కేడర్, నాయకుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఎన్నికల తర్వాత కొందరు వైసీపీ నేతలపై దాడి జరిగింది. వాటిని ఖండించిన జగన్.. వినుకొండలో జరిగిన హత్యపై స్ట్రాంగ్‌గా రియాక్ట్ అయ్యారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వినుకొండకు వెళ్లారు. అప్పుడు ప్రజల నుంచి ఊహించని స్పందన వచ్చిందితర్వాత జగన్ కడప పర్యటనకు వెళ్లారు. అక్కడ కూడా భారీ సంఖ్యలో జనం కనిపించారు. అటు గన్నవరం ఎయిర్‌పోర్ట్, బెంగళూరు ఎయిర్‌పోర్ట్.. ఇలా ఎక్కడికి వెళ్లినా జగన్‌ను చూడటానికి జనం భారీగా తరలివస్తున్నారు. ఇటీవల విజయవాడలో వరదలు సంభవించినప్పుడు జగన్ పర్యటించిన ప్రాంతంలోనూ జనాలు ఎక్కువగానే కనిపించారు. తాజాగా కాకినాడ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లోనూ జగన్ పర్యటించారు. అక్కడా ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. ఎన్నికల సభలకు వచ్చినట్టు ప్రజలు వస్తున్నారని వైసీపీ నేతలు చెబుతున్నారు.జగన్ వెళ్లిన దగ్గరకు భారీ సంఖ్యలో ప్రజలు రావడంతో.. వైసీపీకి ఊపిరి పోసినట్టు అవుతోంది. వైసీపీ కేడర్‌కు ధైర్యం వస్తోంది. ఈ నేపథ్యంలో.. చాలా మంది నేతలు ఇప్పటికే వైసీపీ గోడ దూకుదామనే ప్లాన్‌లో ఉన్నారు. అలాంటి వారు ఈ క్రేజ్ చూసి ఆగిపోతున్నారనే టాక్ వినిపిస్తోంది. 'మళ్లీ మనం నిలబడతాం.. మళ్లీ గెలవగలుతాం' అనే కాన్ఫిడెన్స్ పెరుగుతోందని వైసీపీకి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే చెప్పారు. జగన్‌కు ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి.. వైసీపీలో కొత్త చర్చ జరుగుతోంది. ఎన్నికల్లో ఏదో జరిగిందనే అనుమానం కలుగుతోందని ఏలూరు జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే ఒకరు చెప్పారు.ప్రజా స్పందన ఇలాగే ఉంటే.. వేరే పార్టీలోకి వెళ్లడం వేస్ట్ అనే అభిప్రాయంలో ఉన్నామని వైసీపీ నేతలు చెబుతున్నారు. అయితే.. ఎన్నికల ఫలితాలు వచ్చాక కొన్ని రోజులు జగన్ కూడా డైలమాలో ఉన్నట్టు వార్తలు వచ్చాయి. ఈ స్థాయిలో ఓటమి పాలయ్యాక జగన్‌ను వైసీపీని ప్రజలు పట్టించుకుంటారా అని నేతల్లో అనుమానం ఉండేది. కానీ.. తాజాగా ప్రజల నుంచి వస్తున్న స్పందన చూశాక ఆ అభిప్రాయం మారుతోందని వైసీపీ నేతలు చెబుతున్నారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూశాక.. జగన్ కూడా కొత్త స్ట్రాటజీతో ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా జగన్ కార్యాచరణ సిద్ధం చేసుకున్నట్టు సమాచారం2019 ఎన్నికలకు ముందు జగన్‌ను చంద్రబాబు లైట్‌గా తీసుకున్నారు. దాని ఫలితం 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించింది. ఇప్పుడు కూడా కూటమికి భారీ విజయం దక్కడంతో.. జగన్‌ను లైట్‌గా తీసుకుంటున్నట్టు కనిపిస్తోందని కొందరు టీడీపీ నేతలు చెబుతున్నారు. జగన్‌ను లైట్‌గా తీసుకుంటే.. ఇక తమ పార్టీ సంగతి అంతేనని ఓ టీడీపీ నేత వ్యాఖ్యానించారు.

### పార్టీ మారే వారిని లైట్ గా తీసుకున్న జగన్

రాజకీయాల్లో జగన్ స్టైలు వేరు. పెద్ద పెద్ద నేతలు పార్టీని స్థాపించి అధికారం చేపట్టారు. అలాంటి నేతలు కూడా తమ పార్టీ వారు వేరే పార్టీలోకి వెళు ంటే దూతలను పంపి బుజ్జగించే ప్రయత్నం చేస్తారు. కానీ.. జగన్ మాత్రం అలా కాదు. వెళ్లే వారిని వెళ్లనివ్వండి..నో ప్రాబ్లం అని లైట్ తీసుకుంటున్నారు. అందుకు ఇటీవల జగిరిన ఘటనలే ఉదాహరణ. జగన్ పార్టీ పెట్టినప్పటి నుంచి తనతో నడిచిన వారు పార్టీకి రాజీనామా చేస్తున్నా.. జగన్ కేర్ చేయడం లేదు. 2019లో జగన్ 151 మంది ఎమ్మెల్యేల బలంతో అధికారం చేపట్టారు. కొన్నాళ్లు బాగానే ఉన్నా.. ఎన్నికలు ఇంకో ఏడాది ఉందనగా.. జంపింగ్‌లు స్టార్ట్ అయ్యాయి. అప్పుడు కూడా వేరే పార్టీల్లోకి వెళ్లేవారిని జగన్ ఆపలేదు. 'ఇష్టం ఉంటే ఉండండి.. లేకపోతే వెళ్లిపొండి' అని ఖరాఖండిగా చెప్పేశారు. ఉండవల్లి శ్రీదేవి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలు అందుకు ఉదాహరణ. ఇప్పుడు అధికారం కోల్పోయాక కూడా కీలక నేతలు పార్టీని వీడుతున్నారు. ఇప్పుడు కూడా జగన్ ఇదే వైఖరితో ఉన్నారు.లీడర్లు పోయినా పరవాలేదు.. క్యాడర్ తన వెంటే ఉందని జగన్ బలంగా నమ్ముతున్నారు. ఏ నియోజకవర్గంలో అభ్యర్థి ఎవరైనా.. తనను చూసే ప్రజలు ఓట్లు వేస్తారని జగన్ భావిస్తారు. అందుకే ఎంత పేరున్న నేతలు పార్టీని వీడినా.. అక్కడ ఇంకో లీడర్‌ను తయారుచేస్తానని జగన్ చెబుతుంటారు. అందుకే పార్టీని వీడుతున్న వారిని జగన్ ఆపబోరని ఆయన సన్నిహితులు చెబుతుంటారు. జగన్ ధైర్యం.. జగన్ నమ్మకం క్యాడర్, ప్రజలేనని.. నాయకులు కాదని వైసీపీ నేతలు చెబుతున్నారు.రాజకీయాల్లో చంద్రబాబుకు, జగన్‌కు చాలా తేడా ఉంది. ముఖ్యంగా నేతలు పార్టీని వీడే సమయంలో ఇద్దరి వైఖరి వేరేలా ఉంటుంది. ఎన్నికల ముందు విజయవాడ ఎంపీగా ఉన్న కేశినేని నాని టీడీపీకి రాజీనామా చేస్తారనే ప్రచారం జరిగింది. అప్పుడు వెంటనే స్పందించిన చంద్రబాబు.. రాష్ట్రస్థాయి నేతలను కేశినేని నాని వద్దకు పంపి బుజ్జగించే ప్రయత్నం చేశారు. కానీ.. జగన్ మాత్రం ఆ పని చేయడం లేదు. జగన్‌కు అత్యంత సన్నిహితంగా ఉన్న ఆళ్ల నాని, మోపిదేవి వెంకటరమణ వంటివాళ్లు పార్టీని వీడతారని ప్రచారం జరిగినా జగన్ పెద్దగా పట్టించుకోలేదని వైసీపీ నేతలు చెబుతున్నారు. తాజాగా.. జగన్ బంధువు, పార్టీలో కీలకంగా వ్యవహరించిన బాలినేని శ్రీనివాస్ రెడ్డి కూడా పార్టీని వీడటానికి సిద్ధమయ్యారు. ప్రకాశం జిల్లాలో ఆయన పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్నారు. అలాంటి నేత బయటకు వెళ్తారని తెలిసినా జగన్ కనీసం బుజ్జగించే ప్రయత్నం చేయలేదని సమాచారం. 'వెళ్లాలనే ఉద్దేశం ఉన్నవారు ఎప్పుడైనా వెళ్తారు.. నాకు నాతో ఉండేవారు మాత్రనే కావాలి. నాతో ఉండాలనుకునే వారు ఎప్పుడూ నాతోనే ఉంటారు' అని జగన్ పార్టీ నేతలతో చెప్పినట్టు తెలిసింది.పార్టీ నుంచి ఎంత మంది నేతలు వెళ్లినా.. వెళ్తున్నా.. జగన్ నుంచి కొన్ని మాటలు ఎక్స్‌పెక్ట్ చేయలేమని వైసీపీ నేతలు చెబుతున్నారు. 'వద్దన్నా.. ప్లీజ్.. వెళ్లకండి' వంటి మాటలు జగన్ డిక్షనరీలో లేవని వైసీపీ క్యాడర్ అంటోంది. ఇప్పుడు వెళ్లిన నేతలు మళ్లీ ఎన్నికల సమయానికి తమ పార్టీలోకే వస్తారని వైసీపీ క్యాడర్ ధీమా వ్యక్తం చేస్తోంది. అలాంటి వారిని మళ్లీ పార్టీలోకి తీసుకోవద్దని కార్యకర్తలు జగన్‌ను కోరుతున్నారు.

# హైడ్రా స్పీడ్ కు బ్రేక్ పడినట్టేనా..!

**హైదరాబాద్-సూర్య వాస్తవం**



హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ రెస్పాన్స్ అంట్ అసెట్స్.. ఈ పద కొత్తగా అనిపిస్తుంది. కానీ, హైడ్రా అనగానే రెండు తెలుగు రాష్ట్రాల వారికి ఈజీగా అర్థమవుతుంది. విశ్వనగరం హైదరాబాద్‌ను ఫ్యూచర్ సిటీగా మార్చలన్న సంకల్పంతో సీఎం చేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారు. ఇందులో భాంగా నగరానికి ఎట్టుబడులు రావాలంటే ముందుగా వరదల నుంచి విముక్తి కల్పించాలని భావించారు. చిన్న పాటి వర్షం పడినా నరకాన్ని తలపిస్తున్న రోడ్లు.. కాలువలు, నదులను తలపిస్తున్న కాలనీల నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి.. ఏళ్లుగా కబ్జా అవుతూ వస్తున్న చెరువలు, కుంటలను చెర విడిపించేందుకు హైడ్రా ఏర్పాటు చేశారు. దీనికి కమిషనర్‌గా ఐసీఎస్ రంగనాథ్‌ను నియించారు. గడిచిన నెల రోజుల్లో 200 ఎకరాలకుపైగా ఆక్రమణలను తొలగించింది. ఇర హైడ్రా దూకుడుకు కబ్జాదారులు గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. ఎఫ్‌టీఎల్, బఫర్ పరిధిలో నిర్మాణాలు చేపట్టిన వారు గజగజ వణుకుతున్నారు. హైడ్రా బుల్డోజర్ ఎప్పుడు తమ ఇంటి మీదికి వస్తుందో అన్న ఆందోళన చాలా మందిలో కనిపిస్తోంది.

వేగంగా.. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా హైడ్రా తన పని తాను చేసుకుపోతంది. ఈ నేపథ్యంలో హైడ్రా స్పీడ్‌కు బ్రేక్ వేసేందుకు తెర వెనుక మంత్రాంగం నడిపిస్తున్నారు.హైడ్రాకు వ్యతిరేకంగా తాజాగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. హైడ్రా ఏర్పాటు చేస్తూ జారీ చేసిన జీవో 99 రద్దు చేయాలని కోర్టును కోరారు. విచారణ చేపట్టిన కోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ రెండు వారాలు వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. ఈ పిటిషన్‌లో జీహెచ్‌ఎంసీ యాక్ట్‌ను కాదని హైడ్రాకు ఎలా అధికారాలు ఇస్తారని పిటిషనర్ ప్రశ్నించారు. హైడ్రాకు చట్టబద్ధత లేదని విన్నవించారు.ఇదిలా ఉంటే.. హైడ్రా స్పీడు తగ్గడం లేదు. ఆక్రమణల విషయంలో తన పని తాను చేసుకుంటూ పోతోంది. గడిచిన నెల రోజుల్లోనే 200 ఎకరాలకు పైగా ఆక్రమిత స్థలాన్ని విడిపించామని తెలిపింది. ఈ క్రమంలో వెయ్యికిపైగా నిర్మాణాలు కూల్చివేసినట్లు వెల్లడించింది. అయితే హైడ్రా దూకుడుతో చాలా మంది హైకోర్టును ఆశ్రయిస్తున్నారు. కానీ, కోర్టు నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు తీసుకోవాల్సిందే అని సమర్థిస్తుంది. ముందుగా నోటీసులు ఇవ్వాలని పేర్కొంటుంది. అన్నీ పరిశీలించాకే కూల్చివేతలు చేపట్టాలని ఆదేశిస్తోంది. కోటి రూపాయల నుంచి 2 కోట్ల రూపాయలు పెట్టి విల్లాలు కొన్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిల్డర్‌తో తమ డబ్బులు తమకు వెనక్కి ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే మరో ప్రాంతంలో తమకు ఇళ్లు ఇప్పించాలని కోరుతున్నారు.

# గాంధీపై హత్యాయత్నం కేసు

**హైదరాబాద్–సూర్య వాస్తవం:**
మూడు రోజులు తెలంగాణ రాజకీయాలను కాకా పుట్టిస్తున్న అరికెపూడి గాంధీ, కౌశిక్ రెడ్డి వివాదం మరో మలుపు తిరిగింది. కౌశిక్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్య తీసుకున్నారు. గాంధీపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఆయనతోపాటు కుమారుడు, మరో ఇద్దరు నేతలను కూడా ఈ కేసులో చేర్చారు. పీఏసీ ఛైర్మన్‌గా చేయడం వివాదం మొదలైంది. పార్టీ ఫిరాయించిన వారిపై చర్యలు తీసుకోవడం మానేసి వారికి పదవులు ఇవ్వడం ఏంటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడాని కంటే ముందే వాళ్లంతా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

లేకుంటే తాము పంపించిన గాజులు చీర ధరించి ప్రజల్లో తిరగాలని అన్నారు. ఈ క్రమంలో పార్టీ మారిన గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ఇంకా బీఆర్ఎస్‌లో ఉన్నానని చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. నిజంగా పార్టీలో ఉంటే తెలంగాణ భవన్‌కు వచ్చి మీడియాతో మాట్లాడాలని సూచించారు. లేదంటే తానే గాంధీ నివాసానికి వెళ్లి ఇంటిపై గులాబీ జెండా ఎగరేస్తానని చెప్పారు. ఇలా మొదలైన వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. గాంధీ ఇంటికి బయల్దేరిన కౌశిక్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అయితే ఇంతలో తన



అనుచరులతో గాంధీ మాత్రం కౌశిక్ రెడ్డి ఇంటికి వచ్చారు. గాంధీ అనుచరులు కొందరు కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద విధ్వంసం సృష్టించారు. అటు కౌశిక్ రెడ్డి అనుచరులు కూడా కోడిగుడ్లు, టమోటాలతో ఎదురు దాడి చేశారు. ఇటు నుంచి రాళ్లు ఇతర వస్తువులతో గాంధీ అనుచరులు దాడి చేశారు. ఇలా గురువారం కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద యుద్ధ వాతావరణం తలపించింది. పోలీసులు జోక్యం చేసుకొని గాంధీని అక్కడి నుంచి తీసుకెళ్లడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. అయితే సాయంత్రానికి పోలీసు కమిషనరేట్ వద్ద మళ్లీ హడావుడి మొదలైంది. కౌశిక్ రెడ్డికి మద్దతు సీన్‌లోకి బీఆర్ఎస్ కీలక నేతలు హరీష్‌సహా ఇతరులు వచ్చారు. ఈ హైడ్రామా అర్ధరాత్రి వరకు కొనసాగింది. శుక్రవారం కూడా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు గాంధీ ఇంట్లో సమావేశానికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. కౌశిక్ రెడ్డిని కూడా మరోసారి హౌస్ అరెస్టు చేశారు. ఇలా రెండు రోజుల పాటు ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాలను సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించింది. గాంధీని విమర్శించే క్రమంలో కౌశిక్ రెడ్డి ఆంధ్ర వాళ్లు అంటూ తేసిన కామెంట్స్ తీవ్ర దుమారాన్ని రేపాయి. దీనిపై ప్రభుత్వం కూడా సీరియస్‌గా స్పందిస్తోంది. మరోవైపు కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్ల గళాటా చేసిన గాంధీతోపాటు ఆయన బంధువులు, అనుచరులపై కేసులు పెట్టింది. కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి విధ్వంసం చేసిన కేసులో అరికెపూడి గాంధీ, ఆయన సోదరుడు, కుమారుడితోపాటు కార్పొరేటర్లు, వెంకటేష్ గౌడ్, శ్రీకాంత్‌పై పోలీసులు హత్యాయత్నం కేసు పెట్టారు. ఇప్పుడు ఇది తెలంగాణలో తీవ్రం సంచలనంగా మారుతోంది.

# మానవతా సంస్థ సామాజిక సేవా కార్యక్రమాలు

**రైల్వే కోడూరు –సూర్య వాస్తవం:**
మానవత సంస్థఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని సమస్త చైర్మన్ కీర్తి పాటి, ప్రసాద్ వర్మ తెలిపారు. శనివారం రైల్వే కోడూరు మండలంలోని జెంగిటి వారి పల్లికి వెళ్లే దారిలో ఉన్న శ్రీవేణు గోపాలస్వామి ఆలయ సత్రంలో మానవత కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మానవత ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను రూపొందిస్తున్నామని తెలిపారు.

అందరి సహకారంతో. ముందుకు పోతామని తెలిపారు. మానవతలో సభ్యత్వాలు తీసుకొని మానవ సమాజంకు మంచి పనులు చేయించాలని పేద విద్యార్థులను చదివించడం వంటి కార్యక్రమాలు చేపట్టడానికి అందరూ ముందుకు




రావాలన్నారు. మానవత వ్యవస్థాపకులు ఎన్, రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మానవత సంస్థను 2024లో పశ్చిమగోదావరి జిల్లా జగ్గారెడ్డిగూడెంలో 108 సభ్యత్వలతో ఆవిర్భావం చెందిందన్నారు. పర్యావరణ పరిరక్షణ ఉచిత వైద్య శిబిరాలు నైతిక విలువలు బోధన రక్తదాన శిబిరాలు శాంతి ర్యాలీలు నిర్వహణ ఆత్మీయ సహకారం ప్రతిభ పేద విద్యార్థులకు పోస్తకాలు తదితర కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత సమస్త కు చెందిన ఎన్, సహదేవరెడ్డి. రామానుజుల రెడ్డి. ఏ, శ్రీనివాసులు. పి, నాగేంద్ర. పి ఉదయ శంకర్ రెడ్డి. ఎం, చంద్రమోహన్ రాజు. వెంకటరమణ. ఎం, కోటేశ్వరరావు. ఏ, చంగల్ రాజు. జి, ఆదినారాయణ రెడ్డి. డి, చంద్రశేఖర్. నిరంజన్ బాబు. పుల్లంరాజు. ఆర్ చంగల్ రెడ్డి. ఎన్ శివ రాజు. వేణుగోపాల స్వామి ఆలయ సభ్యులు పాల నరసింహులు. ఈ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యాటక దినోత్సవ

# వేడుకలను విజయవంతం చేయాలి..!

**- గండికోట అభివృద్ధి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**

**కడప –సూర్య వాస్తవం :**
గండికోట, ఈ నెల 27న గండికోట పర్యాటక కేంద్రంలో నిర్వహించే ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలకు ఎలాంటి కొరత లేకుండా.. అన్ని రకాల ఏర్పాట్లను సంసిద్ధం చేసి.. విజయవంతం చేయాలని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబందిత అధికారులను ఆదేశించారు. శనివారం గండికోట అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమీ మీటింగ్ హాలులో.. గండికోట అభివృద్ధి కమిటీ మెంబర్లతో కలిసి అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను జిల్లాలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాచుర్యం పొందిన పర్యాటక ప్రాంతమైన “గండికోట పర్యాటక కేంద్రం”లో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా గండికోట డెవెలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేసి వేడుకలకు సంబంధించి ఏర్పాట్ల విధులను సంబందిత శాఖలకు కేటాయించడం జరిగిందన్నారు.

పర్యాటక దినోత్సవ వేడుకల్లో భాగంగా గండికోట పర్యటక కేంద్రంలో అన్ని రకాల కనీస, మౌలిక సదుపాయలను కల్పించాలని అభివృద్ధి కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పర్యాటకుల సౌకర్యార్థం.. నిర్దిష్టమైన చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పర్యాటకుల భద్రత, సౌకర్యార్థంతో పాటు.. గండికోట పర్యాటక ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే పోలీసు భద్రతలో భాగంగా 24/7 అందుబాటులో



ఉన్న ఒక ఔట్ పోస్టు నిర్వహణలో ఉందన్నారు. పోలీసు, రెవెన్యూ, టూరిజం శాఖల సమన్వయంతో.. పర్యాటక కేంద్రంలో పర్యాటకులకు సంతృప్తి కరమైన ఏర్పాట్లను సమకూర్చాలన్నారు.సందర్శనార్థం వచ్చే పర్యాటకులకు, వాహనాలకు ఒక నిర్దిష్ట ఎంట్రీ ఫీజును నిర్ణయించాలన్నారు.

పర్యాటక కేంద్రం పరిధిలో పర్యాటకులకు విద్యుత్, తాగునీరు, టాయిలెట్లు, షెల్టర్లు తదితర కనీస సదుపాయాలైన కల్పించాలన్నారు. అలాగే.. పర్యాటక కేంద్రానికి వచ్చే విజిటర్ల అవసరం కోసం అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో ఏటీఎం లను ఏర్పాటు చేయాలన్నారు. ఆర్కియాలజీ, మైన్స్ శాఖల ఆధ్వర్యంలో గండికోట గార్జ్ కు సంబందించిన జియోలాజికల్ ప్రాశస్త్యాన్ని క్లుప్తంగా వివరించేలా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అందులో భాగంగా స్థానిక రిసార్ట్స్ నిర్వహకులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. వారికి నెలసరి యూజర్ చార్జీలు నిర్ణయించడంతో పాటు పర్యాటకులకు, భద్రతతో పాటు సంతృప్తికరంగా వసతులు కల్పించాలన్నారు.గండికోట టూరిజం డెవెలప్మెంట్ కమిటీ నుండి.. టూరిజం మేనేజర్, టికెట్ కౌంటర్ పర్సన్స్, ట్రాఫిక్ మేనేజ్ కోసం, పార్కింగ్ కంట్రోల్ కోసం, ఫస్ట్ ఎయిడ్ సెంటర్ కోసం ఒక నర్సింగ్ క్వాలిఫైడ్ పర్సన్.. ఇలా మొత్తం 9 మంది నియామకం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ఉద్యోగాలన్నీ నీడ్ బేస్డ్ ఎంప్లాయ్మెంట్ మాత్రమే అని శాశ్విత, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నియామకాలు కావని అభ్యర్థులు గుర్తించాల్సి ఉంటుందన్నారు.

**గండికోట పర్యాటక ప్రాంతాల పరిశీలన..**

అంతకుముందు.. గండికోట పరిసర ప్రాంతాల్లో రిజర్వాయర్ బ్యాక్ వాటర్ వ్యూ పాయింట్ వద్ద ఒబెరాయ్ సంస్థకు కేటాయించిన స్థలాన్ని, అక్కడ పర్యాటకులను ఆకర్షించే కొన్ని వ్యూ పాయింట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మౌలిక సదుపాయాలైన రోడ్లు, వంతెన, సీటింగ్స్ ఏర్పాటుకు అనుకూలతలను పరిశీలించారు. భవిష్యత్తులో పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా గండికోట గార్జ్ పరిసరాలను నేచురాలిటీ దెబ్బతినకుండా అందంగా తీర్చి దిద్దేందుకు చేసేందుకు అనుకూలతలను పరిశీలించారు.

అనంతరం హార్స్ కోర్ట్, గండికోట పోర్ట్, అడ్వెంచర్ అకాడమీ బిల్డింగ్ లను పరిశీలించారు.ఈ సమావేశంలో జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు, హౌసింగ్ పీడి కృష్ణయ్య, జిల్లా టూరిజం ఆఫీసర్ సురేష్ కుమార్, జిల్లా టూరిజం మేనేజర్ రాంకుమార్, ఇరిగేషన్ ఈఈ రమేష్ (మైలవరం డ్యామ్), అన్ని శాఖల జిల్లా అధికారులు, అడ్వెంచర్ అకాడమీ నిర్వాహకులు, గండికోట గ్రామ సర్పంచ్ ఈశ్వర్, పంచాయతీ ప్రజలు, టూరిజం అభివృద్ధి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో ఏఆర్ కానిస్టేబుల్ ఆకస్మిక మృతి

**-నివాళులర్పించిన జెడ్పీ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎస్పీ జగదీష్**

**అనంతపురం టౌన్ –సూర్య వాస్తవం:** జిల్లాలో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేసిన చంద్రా.నాయక్ గుండెపోటుతో మరణించారు.సీఎం చంద్రబాబు నాయుడుకు ఎస్కార్ట్ విధుల కోసం వెళ్లిన ఆయన శుక్రవారం గుండెపోటుకు గురై ఆకస్మికంగా మరణించారు. అనంతపురంలోని వారి స్వగృహానికి భౌతికకాయాన్ని తీసుకువచ్చారు.విషయం తెలిసిన వెంటనే ఉమ్మడి జిల్లా జెడ్పీ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అక్కడికి చేరుకొని నివాళులర్పించారు.విధి నిర్వహణలో ఆయన సేవలను కొనియాడారు.కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఎస్పీ జగదీష్ కూడా అక్కడికి చేసురుకున్నారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**-పామిడి తెలుగు తమ్ముళ్లు**




**పామిడి– సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం గుమ్మనూరు జయరాం అద్వ్యర్యం లో గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాలతో మరియు ఆర్ ఆర్ రమేష్. మండల సీనియర్ నాయకుల సహకారాలతో పామిడి మండలంలో వస్త్ర సేకరణ, నిత్యావసర సరుకులు సుమారు 600 క్వింటాళ్ల బియ్యం 500 కుటుంబాలకు సరిపడ సరుకులు, వస్త్రములు సేకరించి మూడు లారీలలో వచ్చి విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియం నుంచి భట్టిప్రోలు మండలం పెదలంక్ గ్రామం. కొల్లూరు. పెసరలంక. వెల్లుటూరు. పెద్దలంక గ్రామాలకు బయలుదేరిన పామిడి మండల టిడిపి నాయకులు బియ్యము బేడలు నూనె వస్త్రములు అందజేస్తున్నారు టిడిపి తమ్ముళ్లు. మండల అధ్యక్షుడు బొమ్మ మోహన్. ప్రధానకార్యర్శి పశువుల శ్రీరాములు వాల్మీకి సాధికార కార్యదర్శి ..కె సుంకప్ప నాయి బ్రాహ్మణ సాధికార జిల్లా కార్యదర్శి వెంకట రమణ.. సీనియర్ నాయకులు. సి బి ఎన్ హనుమంతు నాయుడు డీలర్లు టపాల్. తిమ్మప్ప సహాయం చేయడంలో పాల్గొన్నారు.

## పామిడి ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స



**పామిడి –సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా పామిడి గవర్నమెంట్ హాస్పిటల్ నందున పామిడి కీ చెందిన నందకిషోర్ 10సం.. బాలుడు గత 5 సం.. రాలుగా నడుము క్రింది భాగంలో ఫారిన్ బాడీ సమస్యతో బాధపడుతున్నాడు వైద్యాధికారి శివ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కమలాధర్ గారు, హెడ్ నర్సు శివకుమారి. థియేటర్ అసిస్టెంట్ అంజినప్ప కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో సిఆర్ఎం ఎక్రేస్ మిషన్ సహాయంతో చేయవలసిన ఖరీదైన శస్త్ర చికిత్సను తనదైన శైలిలో ఫారిన్ బాడీని తొలగించినారు అందుకుగాను రోగి తరపు బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేసి వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుకున్నారు.

## వరద బాధితులకు చీరల పంపిణీ



**కడప జిల్లా ,చెన్నూరు–సూర్య వాస్తవం :**
ఇటీవల విజయవాడలో సంభవించిన వరదల వల్ల నష్టపోయిన బాదిత కుటుంబాలను ఆదుకోవడంలో తమ వంతు సహాయంగా విజయవాడ రాజీవ్ నగర్ లో వరద బాధితులకు చీరలు పంపిణీ చేసినట్లు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మండలంలోని కొక్కరాయపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న సి. హేమలత విజయవాడ లో రాజీవ్ నగర్ వరద బాధితులకు చీరల పంపిణీ కార్యక్రమం చేయడం హర్షించదగ్గ విషయమని ఆమె ఇలాంటి సహాయ సహకారాలు అందించడం హర్షించేదగ్గ విషయమని ఆయన అన్నారు. ప్రార్థించే పెదవులు కన్నా, సాయం చేసే చేతులు మిన్న అనే విధంగా హేమలత వరద బాధితులను తమ వంతు బాధ్యతగా ఆదుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయులు కేవలం పాఠశాలలోనే కాకుండా పాఠశాల బయట సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన హేమలత చేసిన సహాయాన్ని కొనియాడారు.

### సమస్యలను పరిష్కరించమంటే....
# బెదిరింపులకు పాల్పడడం సరైనది కాదు

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున**



**రాయదుర్గం -సూర్యవాస్తవం:** శ్రీరామ్ రెడ్డి వాటర్ వర్కర్లు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె 10వ రోజులో భాగంగా రాయదుర్గం పట్టణంలో భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అధికారులు తమ న్యాయమైనటువంటి సమస్యలను పరిష్కరించే వరకు ఈ సమ్మెను విరమింపజేసే ప్రసక్తేలేదని, మరోవైపు చర్చల పేరుతో కాలయాపన చేస్తూ శ్రీరామ్ రెడ్డి వాటర్ వర్కర్ల జీవితాలతో అధికారులు చెలగాటం ఆడుతున్నారని, అదేవిధంగా



అధికారులు మీరు తక్షణమే విధుల్లోకి రాకపోతే మీ స్థానంలో కొత్తవారిని తీసుకుంటామంటూ కార్మికులను బెదిరింపులకు పాల్పడడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నది. అన్యాయానికి గురవుతూ, గత ఎనిమిది నెలల నుండి వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కార్మికుల పక్షాన నిలబడాల్సిన అధికార యంత్రాంగం అందుకు విరుద్ధంగా కాంట్రాక్టర్కు వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. మరోవైపు శ్రీరాంరెడ్డి వాటర్ వర్కర్లు చేయాల్సిన పనులను వీఆర్ఏ లకు అప్పజెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే శ్రీరామ్ రెడ్డి వాటర్ వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఈ నిరవధిక సమ్మెను ఇలాగే కొనసాగిస్తామని హెచ్చరించారు.

# పోలీసుశాఖ అండగా ఉంటుంది

**- ఏ.ఆర్ కానిస్టేబుల్ చంద్రానాయక్ మృతదేహాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ జగదీష్**
**- పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్పీ**
**ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎస్పీ చేతుల మీదుగా రూ. 25 వేలు అందజేత**

**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** ఏ.ఆర్ కానిస్టేబుల్ చంద్రా నాయక్ కుటుంబానికి జిల్లా ఎస్పీ జగదీష్ భరోసా కల్పించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో విధుల్లో ఉన్న అనంతపురం జిల్లా ఏ.ఆర్ కానిస్టేబుల్ చంద్రనాయక్ (ఏ .ఆర్) శుక్రవారం గుండెనొప్పితో చనిపోయారు. ఆయన మృతదేహాన్ని అనంతపురం తీసుకొచ్చారు. స్థానిక వీరనారమ్మ దేవాలయం సమీపంలో ఉన్న ఇంటి వద్ద సందర్శనార్థం ఉంచారు. చంద్రానాయక్ మృతదేహాన్ని జిల్లా ఎస్పీ సందర్శించారు. పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుడి భార్య అరుణ, కూతుళ్లు అంజలి, నందినిలను ఎస్పీ పరామ ర్శించారు. ఆ కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయనకు అందాల్సిన సాధారణ బెన్ఫిట్స్‌తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు నిన్న గౌరవ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రకటించిన విషయం తెలిసిందే. అన్ని బెన్ఫిట్స్ సకాలంలో అందజేయాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి, రిజర్వ్



ఇన్స్పెక్టర్ మధు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### గర్భస్థ లింగ నిర్ధారణ
# నిషేధిత చట్టంపై అవగాహన కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురం బ్యూరో -సూర్య వాస్తవం:** గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి శనివారం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అమలుపరిచే గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం( పి సి పి ఎన్ డి టి యాక్ట్ )అమలుకు సంబంధించి జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి సి పి ఎన్ డి టి యాక్ట్ ప్రకారం జిల్లాలో ఉన్నటువంటి ప్రతి స్కాన్ సెంటర్ యాక్ట్ ప్రకారం నిర్వహించే విధంగా వైద్య ఆరోగ్యశాఖ తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా స్కాన్ సెంటర్స్ నందు సెక్స్ డిటెక్షన్ జరగకుండా చూడాలన్నారు. స్కాన్ సెంటర్స్ లో పనిచేసే డాక్టర్స్ కు మరియు ఇతర సిబ్బందికి పి సి పి ఎన్ డి టి యాక్ట్ కు సంబంధించి పూర్తి అవగాహన కలిగి ఉండేలా చూడాలన్నారు. అంతే కాకుండా కేజీబీవీ, గురుకుల బాలికల పాఠశాలల్లో, డి ఎం హెచ్ ఓ, ఐ సి డి ఎస్, ఎన్జీవోలతో కలిసి అవగాహన సదస్సులు




ఏర్పాటు చేయాలని తెలిపారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ఒక పి పి టి ని తయారు చేసి ప్రతి బాలికల పాఠశాలలందు అవగాహన కల్పించే విధంగా ప్రణాళిక తయారుచేసి అమలు ఏ విధంగా చూడాలన్నారు. అలాగే సిబ్బందికి మరీ ఉపాధ్యాయులు కూడా అవగాహన కల్పించాలన్నారు. గర్భస్థలింగం చట్టం యొక్క పరిధిని అనంతపురం జిల్లా నందు ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు, హోర్డింగులు రైల్వే స్టేషన్స్, బస్టాండ్ లు, సినిమా హాల్స్, మొదలగు పబ్లిక్ ప్రాంతాల్లో ఈ చట్టంపైన అవగాహన కలిగించాలన్నారు. చట్టాన్ని అతిక్రమించిన వారిపై తగిన చట్టగపరమైన చర్యలు ఉంటాయని తెలియజేయాలన్నారు. రాజ్యలక్ష్మి స్పెషల్ జడ్జి ఫోక్స కేజీబీవీ మరియు హై స్కూల్స్ నందు తప్పనిసరిగా ప్రతి విద్యార్థికి గర్భస్థ పిండ లింగ నిషేధిత చట్టంపై అవగాహన కల్పిం చాలన్నారు. ఆడైనా మగైనా ఒకటే అను విషయాన్ని ప్రజలందరూ కూడా అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీ స్త్రీలకు స్కాన్ మిషన్స్ ద్వారా కడుపులో పెరుగుతున్న బిడ్డ యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడాని తప్ప కడుపులో పెరుగుతున్నది ఆడ మగ అని తెలుసుకోవడానికి కాదని అవగాహన కల్పించాలన్నారు. ఏ స్కానింగ్ సెంటర్లో అయినా సెక్స్ డిటెక్షన్ జరిగినట్లు నిర్ధారణ అయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఈ బి దేవి, ఆర్డిటి సంస్థ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ దుర్గేశ్ , శ్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ పార్వతి ,అనంతపురం పట్టణ డివిజనల్ పోలీస్ అధికారి అలాగే రెడ్స్ సంస్థ డైరెక్టర్ భానుజ ,మాస్ మీడియా అధికారి త్యాగరాజు , గంగాధర్ వేణుగోపాల్ ,లీగల్ అడ్వైజర్ ఆషారాణి, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





### వైయస్సార్ సీపీ కార్యకర్తలపై
# టీడీపీ నాయకులు దాడి

**- బాధితులను పరామర్శించిన అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురం బ్యూరో -సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కుందుర్పి మండలం తూమకుంట గ్రామానికి చెందిన జగదీష్ ఆయన భార్య రోజా, వారి బంధువుల పై శుక్రవారం రాత్రి టిడిపి శ్రేణులు దాడి చేశారు. దాడిలో జగదీష్, రోజా లు తీవ్రంగా గాయపడడంతో అనంతపురం సర్వజనాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి భాదితులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుల ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడకండి, అండగా ఉంటామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. కార్యక్రమంలో కుందిర్పి ఎంపిపి కమల నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ జి లింగప్ప, ఎనమల దొడ్డి సర్పంచ్ విజయ్, తెనగల్లు సర్పంచ్ వరలక్ష్మి వెంకటేశులు, మాజీ జెడ్పిటిసి రాజగోపాల్, మాజీ సర్పంచ్ తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అనంతకు శుభాకాంక్షలు తెలిపిన పసలూరి ఓబిలేసు



**అనంతపురం బ్యూరో - సూర్య వాస్తవం:** వైఎస్ సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన అనంత వెంకటరామిరెడ్డికి మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పసలూరి ఓబిలేసు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం అనంత వెంకటరామిరెడ్డి స్వగృహంలో ఆయనకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ పిఎస్ నాయకులు లబ్దె ముత్యాలప్ప, వెంగళ ఆదినారాయణ, జిసి వెంకటేశులు, మనోహర్, ఎర్రిస్వామి, మల్లికార్జున, వైసిపి నాయకులు రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

# ఇమామ్, మౌజాన్లకు కే .యం షకిల్ షఫీ ఆర్థిక సాయం




**అనంతపురం సిటీ -సూర్య వాస్తవం:** అనంతపురం పట్టణంలోని స్థానిక అజాద్ ఫన్షన్ హాల్‌లో కె.ఎం షకీల్ షఫీ ఆధ్వర్యంలో దాదాపు 300 మంది మసీదు ఇమాములు, మౌజాన్ల రావలసిన బకాయిలపై సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారి ఆర్థిక ఇబ్బందులకు గుర్తించి ప్రభుత్వము నుంచి రావలసిన గౌరవ వేతనాలు ఆలస్యమైతున్నందున వారికి ఆర్థిక సహా యంగా షకీల్ షఫీ తన వంతు బాధ్యతగా 5 లక్షల రూపాయలకు ఇమాము, మౌజాన్లకు ఆర్థిక సాయం చేశారు. త్వరలో ప్రభుత్వానికి ఇమామ్, మౌజాన్ల సమస్యలు, వారి సంక్షేమము గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మైనారిటీ మంత్రి ఎన్.ఎం.డి ఫారుక్ ల దృష్టికి తీసుకెళ్లి వారి సంక్షేమం పట్ల కృషి చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మౌజాన్లు, పేష్ ఇమామ్ లు తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛతాహి సేవ విజయవంతం చేయాలి

**- భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించాలి**
**- జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**

**కడప బ్యూరో - సూర్యవాస్తవం:**
స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. శనివారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా రాజీవ్ మార్గ్ వద్ద నుండి కోటిరెడ్డి సర్కిల్ వరకు ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని కలెక్టర్ శివశంకర్ లోతేటి, కడప శాసనసభ్యులు మాధవి రెడ్డిలు సంయుక్తంగా జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 1 వ తేదీ వరకు నిర్వహించనున్న సందర్భంగా శనివారం ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ, గ్రామపంచాయతీలలో "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం 15 రోజులపాటు జరగనున్న స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు ఎలాంటి అలసత్వం లేకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత పై మానవహారాలు, స్వచ్ఛతా పరుగు, ర్యాలీ, మారథాన్ రన్, వర్క్ షాపులు, మొదలగు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, బహిరంగ స్థలాలలో స్వచ్ఛత ప్రతిజ్ఞ పాటించి శ్రమదానం నిర్వహించి పరిశుభ్రం చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులను, ప్రముఖులను భాగస్వాములను చేస్తూ స్వచ్ఛతాహి సేవపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్వచ్ఛతాహి సేవ నిర్వహణలో ప్రజలు, విద్యార్థుల భాగస్వామ్యం ఉండాలన్నారు. సఫాయి మిత్రా సురక్ష కింద సఫాయి కర్మచారులకు సేఫ్టీ పరికరాలు అందించడం, ఆరోగ్య సదస్సులు నిర్వహించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. 17 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే ఆ రోజు నుండి సఫారీ కర్మచారులు, గ్రీన్ అంబాసిడర్స్ వారికి



ప్రతిరోజు చేయవలసిన యాక్షన్ ప్లాన్ షెడ్యూల్ ను ఇవ్వడం జరిగిందని ఆ ప్రకారం డంప్ క్లీనింగ్, స్ట్రీట్ క్లీనింగ్ చేయాలని అన్నారు. స్ట్రీట్ వెండర్స్ కి డంప్ ఏ విధంగా తొలగించాలని అవగాహన కల్పించడం, టూరిజం స్పాట్, పబ్లిక్ ప్లేసెస్, పబ్లిక్ పార్క్ ఏ ఏ రోజుల్లో చేయాలని అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గ్రీన్ అంబాసిడర్స్‌కు పూర్తి అవగాహన కల్పించడం శిక్షణ కల్పించడం జరుగుతుందన్నారు.

మెడికల్ క్యాంపు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమం సందర్భంగా ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడం జరుగుతుందని జిల్లావ్యాప్తంగా మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను వేయడం జరిగిందన్నారు. అలాగే అర్బన్ పరిధి నందు మున్సిపల్ కమిషనర్ ఉంటారన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అయితే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. వ్యక్తిగత బాధ్యతగా నిర్వహించి అందరూ కూడా చేయి చేయి కలిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని భవిష్యత్ తరాల వారికి ఒక ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించాలని అన్నారు. కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి మాట్లాడుతూ అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే అందరికీ అవగాహన చేయాలని చెప్పారు. మన ఇంటి పరిసరాలు, వీధులు, మన నగరం పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వచ్చి పనిచేయాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ముందుకు రావాలన్నారు. అనంతరం కోటిరెడ్డి సర్కిల్ వద్ద స్వచ్ఛతాహి సేవ కార్యక్రమ సందర్భంగా మానవహారం చేశారు. స్వచ్ భారత్ సేవ ప్రతిజ్ఞ చేశారు. పట్టణం గుండా వెళ్తున్న బుగ్గ వంకను సుందరీకరిస్తామని కలెక్టర్ శివశంకర్ లోకేటి అన్నారు. శుక్రవారం ర్యాలీ ముగిసిన అనంతరం స్థానిక నాగరాజు పేట నారాయణ కాలేజీ కి సమీపంలో ఉన్న బుగ్గ వంక బ్రిడ్జి నుండి వంకను పరిశీలించారు.

ఆ ప్రాంతం అంతా ఆయన కలియతిరిగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్లో ఆపరేషన్ బుగ్గ వంక పేరుతో బుగ్గ వంకను ఆధునికరిస్తామన్నారు. అందులో ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి నీళ్లు సాఫీగా వెళ్లేటట్లు చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అతిధి సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ రాకేష్ చంద్ర, డి ఆర్డిఏ పిడీ ఆనంద్ నాయక్,డిపివో ప్రభాకర్ రెడ్డి, జడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, అధికారులు, నేతలు గోవర్ధన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బలిజ విద్యాసంస్థల ఆత్మీయ సమావేశం...

**కార్యక్రమం నిర్వహించిన డా సీ.రమణయ్య**



**కడప సూర్య -వాస్తవం:** ప్రతినిధి రినెస్ట్ హోటల్ తిరుపతిలో జరిగిన మన ఆత్మీయ సమావేశం లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారం 2024 పొందిన మన బలిజ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా:హరి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ అధికారి ప్రతినిధి బాలసుబ్రమణ్యం గీతాంజలి విద్యా సంస్థ అధినేత ఎస్. వి రమణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర స్కూల్ కరస్పాండెంట్ రవీంద్ర గాయత్రి స్కూల్ కస్పాండెంట్ హరి ప్రసాద్, అన్నమయ్య జిల్లా జనసేన పార్టీ యువ నాయకుడు అబ్బీగారి గోపాల్ వివిధ విద్యసంస్థల గల అధినేతలు, బలిజ బంధువులందరూ తదుపర పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తా

**- రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి**

**సిద్దవటం -సూర్యవాస్తవం:** సిద్దవటం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని రాజంపేట ఎమ్మెల్యే అకేపాటి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. సిద్దవటం 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే అధ్యక్షతన హాస్పిటల్ డెవలప్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో చక్కటి వాతావరణంలో పేద రోగులకు వైద్య సేవలందించేందుకు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని వసతులతో ఆసుపత్రిని నిర్మించిందన్నారు. వైద్యులు పేద రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ కు సంబందించిన కొన్ని పరికరాలు ఆసుపత్రికి అవసరమని వైద్యులు కోరగా హెచ్డీఎఫ్ నిధులు నుంచి కొనగోలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, జెడ్పీటీసి సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఆసుపత్రి డైరెక్టర్లు ఆలం గోపాలస్వామి, కుప్పం సుబ్బారెడ్డి, మండల కో - ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, వైసీపీ మండల కన్వీనర్ నీలకంఠా రెడ్డి, మాజీ నిత్యపూజ కోన ఆలయ ఛైర్మెన్ బండి మునిరెడ్డి, పెద్దపల్లి మాజీ సర్పంచ్ కేవి సుబ్బయ్య, మాచనూరు సుబ్బారెడ్డి, ఆలం క్రిష్ణ చైతన్య, వైసీపీ జిల్లా మైనారిటీ నాయకులు వలీచాన్, సయ్యద్ హిదాయతుల్లా, శివారెడ్డి, తహసీల్దార్ మురాషావలి, ఎంపిడిఓ జవహర్ బాబు, వైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.




### పూల సాగులో

# సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

**- కెవికెలో ఐదు రోజులు శిక్షణ ముగింపు**
**- కెవికె శాస్త్రవేత్త డాక్టర్ బాలకృష్ణ**

**దువ్వూరు-సూర్య వాస్తవం :**
శాస్త్రవేత్తలు డాక్టర్ సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ బాలకృష్ణ పేర్కొన్నారు. శనివారం వనిపెంట గ్రామ పరిధిలోని డాక్టర్ వైయస్సార్ ఉద్యానవనంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు ఐదు రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. 5వ రోజు పూల పంటపై సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. కెవికె, వనిపెంట కెవికె శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ బంతి, చామంతి, నెల సంపంగి (లిల్లీ) పూలసాగు మరియు విలువ జోడింపు విధానాలు పై శిక్షణా కార్యక్రమం లో రైతులకు వివరించమని తెలిపారు. వికశిత భారత 100, కార్య క్రమంలో భాగంగా గత నాలుగు రోజులుగా మిరప, ఉల్లిగ, పసుపు,టమోటా పంటలసాగు, యాజమాన్య పద్ధతులపై శిక్షణా




కార్యక్రమాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించామన్నారు. పూల పంటల సాగులో పాటించవలసిన భూసార పరిమితులు ఎరువుల యాజమాన్యం, నేల రకాలు విత్తన రకాలు మొదలైన విషయాల గురించి సమగ్రంగా వివరించారు. అలాగే! రైతులందరూ ఈ విధధాలను పాటించి మంచి దిగుబడులు పొందాలని కోరారు. డాక్టర్ ఫిరోజ్ హుస్సేన్, శాస్త్రవేత్త, ఉన్యాన విభాగం మాట్లాడుతూ పూల పంట సాగులలో భాగంగా పూల తోటల్లో ఆశించే చీడ, పీడల గురించి. అలాగే నీటిని నివారించే విధానాల గురించి వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ కాంతిశ్రీ మాట్లాడుతూ పూల కోత అనంతరం తీసుకో వలసిన జాగ్రత్తలు, రవాణా, నిల్వచేయడంలో తీసుకోవలసిన జాగ్రతలగురించి మరియు పలు విలువ జోడింపు విధానాలు, ముఖ్యంగా పరిమళ ద్రవ్యాలు, నూనెల ఉత్పత్తి. గురించి, రంగుల గురించి వివరించారు. కార్యక్రమంలో.? ఏపీ సీఎం ఎఫ్ డి పి ఎం ప్రవీణ్ కుమార్ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పలు సూచనలు సలహాలు తెలియజేశారు. కెనికి నుండి వచ్చే సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందుబాటులోకి తీసుకు వెళ్ళేందుకు సహకరించాలని సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో వనిపెంట ఎఫ్ పి ఓ ఛైర్మన్ బాల నరసింహారెడ్డి,ఏపి సిఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు, మహిళ రైతులు పాల్గొని జయప్రదం చేసారు.




# మానసిక ఉల్లాసానికి క్రీడలు తోడ్పాటు

**-యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల క్రీడల పోటీల్లో డిఈఓ ఎం.అనురాధ**

**కడప సిటీ -సూర్య వాస్తవం :**
మానసిక, శారీరక వికాసానికి క్రీడలు ఎంతగానో తోడ్పడతాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.అనురాధ పేర్కొన్నారు. శనివారం ఉదయం కడపలోని మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలను పురస్కరించుకుని యుటిఎఫ్ జిల్లా శాఖ నిర్వహించిన క్రీడా పోటీలను డిఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈవో ఎం.అనురాధ మాట్లాడుతూ స్వర్ణోత్సవ వేడుకలను పురస్కరించుకొని యుటిఎఫ్ కడప జిల్లా శాఖ ఉపాధ్యాయులకు జిల్లాస్థాయి క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. నిరంతరం విద్యాబోధనలో తలమునకలై ఉండే ఉపాధ్యాయులకు ఈ పోటీల నిర్వహణ మంచి ఆటవిడుపు లాంటిదన్నారు. ఉపాధ్యాయులకు మానసిక వికాసంతో



పాటు, శారీరక శ్రమ కూడా అవసరమన్నారు. ఉపాధ్యాయులు విద్యా బోధనతో పాటు నిరంతరం ఆటలకు కొంత సమయాన్ని కేటాయిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆమె పేర్కొన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోగలిగితే విద్యా బోధనలో కూడా చక్కగా రాణించగలరన్నారు. యుటిఎఫ్ కేవలం ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలకే పరిమితం కాకుండా ఇలాంటి క్రీడా పోటీలను నిర్వహించి ఉపాధ్యాయుల్లోని ప్రతిభ పాటవాలను వెలికి తీయడం మంచి పరిణామన్నారు. ఈ క్రీడా పోటీలను ఉపాధ్యాయులు చక్కగా వినియోగించుకోవాలని ఆమె కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణోత్సవ సంబరాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఉపాధ్యాయులకు షటిల్ బ్యాట్మెంటన్, వాలీబాల్, క్రికెట్, చెస్, క్యారమ్స్, షార్ట్ పుట్, పరుగు పందాలు, వాకింగ్, టెన్నికాయిట్ తదితర క్రీడా పోటీలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలను, పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 50 ఏళ్ల ఉద్యమ ప్రస్థానాన్ని నెమరు వేసుకుంటూ డిసెంబర్ 13, 14, 15, 16 తేదీల్లో నాలుగు రోజుల పాటు కాకినాడలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను కన్నుల పండుగగా నిర్వహించ తలపెట్టామన్నారు. స్వర్ణోత్సవ మహాసభలకు ఉపాధ్యాయులను సన్నద్ధం చేస్తూ వివిధ రూపాల్లో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. జిల్లాస్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలకు ఉపాధ్యాయుల నుండి మంచి స్పందన లభించిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, చంద్ర ఓబుల్ రెడ్డి, ఎ.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.రూతు ఆరోగ్యమేరి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్ తో పాటు పలువురు జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## 18న అన్న క్యాంటీన్ల
# ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయండి

**- స్వచ్ఛత హిసేవ కార్యక్రమం**
**విజయవంతం చేయండి:కమిషనర్ ఎన్.మౌర్య**



**చిత్తూరు జిల్లా-సూర్య వాస్తవం :**
నగరపాలక సంస్థ పరిధిలోని నాలుగు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవం పై ఇంజనీరింగ్ అధికారులు అక్షయపాత్ర నిర్వాహకులతో శనివారం కమిషనర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు అన్ని హంగులతో స్వీమ్స్ కూడలి, న్యూ బాలాజీ కాలని, ముత్యాల రెడ్డి పల్లి, ఇఎస్ఐ హాస్పిటల్ వద్ద గల అన్న క్యాంటిన్లను ఏర్పాటు చేసామని అన్నారు. అయితే మొదటి దశలో ప్రారంభం కాలేదని, ఈ 18న రెండవ దశలో ప్రారంభించాలని ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందాయని అన్నారు. ఈ మేరకు నాలుగు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు సరిచూసుకోవాలని అన్నారు. క్యాంటిన్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రజలకు అందించే ఆహారం సరైన సమయంలో ఇచ్చేలా చూడాలని అక్షయపాత్ర నిర్వాహకులను ఆదేశించారు. ప్రారంభోత్సవానికి ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా చూడాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల నిర్వహణపై ఇప్పటికె అధికారులకు అన్ని విధులు కేటాయించామని అన్నారు. వారందరూ వారికి పనులు సక్రమంగా చేసి, స్వచ్ఛత హి సేవా కార్యక్రమం విజయవంతం చేయాలని కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, డి.ఈ. లు విజయ్ కుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, మహేష్, రాజు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు,శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, మెప్మా కృష్ణవేణి, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో సమస్యలను
# సామరస్యంగా పరిష్కరించుకోవచ్చు

**- జిల్లా లోని 13 మండల కేంద్రాలలో 35 బెంచీలు**
**- చిత్తూరు జిల్లా కోర్టు ఆవరణలో 6 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది**
**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఇ. భీమారావు**

**చిత్తూరు-సూర్యా వాస్తవం :**
రాజీ చేసుకోదగిన క్రిమినల్, సివిల్ కేసులు అన్ని కూడా జాతీయ లోక్ అదాలత్ లో సామరస్యంగా పరిస్కారించు కోవచ్చునని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఇ. భీమారావు పేర్కొ న్నారు.శనివారం ఉదయం జిల్లా కోర్టు నందు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వెన్నిల, 1వ అదనపు జిల్లా జడ్జి రమేష, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేంద్ర రెడ్డి, కార్యదర్శి అశోక్ యాదవ్‌లతో కలసి జిల్లా కోర్టు నందు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మాట్లాడుతూ భారత సుప్రీంకోర్టు న్యాయ సేవ అధికార సంస్థ , రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేర కు జిల్లాలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. మన దేశంలో కుటుంబ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యత కలదని ఏ బంధానికైనా నమ్మకమే ప్రధానమని, చిన్న చిన్న గొడవలను ఓర్పుతో పరిష్క రించుకోవాలే తప్ప కోర్టు వరకు రాకుండా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ , మండల న్యాయ సేవ అధికార సంస్థ వద్ద పరిష్కరించుకోవచ్చునని తెలిపారు, ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, జాతీయ లోక్ అదాలత్‌లో రాజి పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్, భూ తగాదాలు, మోటార్ వాహనాల కేసులు,చెక్ బౌన్స్ కేసులు, ఈ పి, డివిసి, ఎంసీ, బ్యాంక్ కేసులు, బిఎసెనెల్, పిఎల్పీ మొదలగు కేసులను పరిష్కరించు కోవచ్చునని తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్ కు గాను ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా 9259 కేసులను గుర్తించడం జరిగిందని తెలిపారు. లోక్ అదాలత్ లో న్యాయ మూర్తులు, న్యాయ వాదులు, రెవిన్యూ, పోలీసు, బ్యాంకు



అధికారులు, చిట్ ఫండ్ కంపిణి లు,భీమ సంస్థ ప్రతినిధులు, కక్షదారులు పాల్గొని, జిల్లాలో ఎక్కువ కేసులు పరిష్కరించి చిత్తూరు జిల్లాను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉండేలా సహకరించాలని చూచించారు.ఈకార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వెన్నిల మాట్లాడుతూ లోక్ అదాలత్ లో ఇచ్చిన తీర్పు సుప్రీంకోర్టు తీర్పుతో సమానమని తెలిపారు. లోక్ అదాలత్ లో కేసులు పరిస్కారించు కోవడం వల్ల సమయం,డబ్బు ఆధావుతుందన్నారు.
రాజిమార్గమే రాజ్యమార్గంని అందురు తెలుసుకోవాలన్నారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా చిత్తూరు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ పరిధిలోని తిరుపతి, మదనపల్లి, తంబల్లపల్లి, పీలేరు, వాల్మీకుపురం, పుంగనూరు, పాకాల, పలమనేరు, కుప్పం, పుత్తూరు, నగరి, సత్యవేడు, 13 మండల కేంద్రాలలో, జిల్లా కేంద్రంలో 35 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని, చిత్తూరు జిల్లా కోర్టు ఆవరణలో లో 6 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ సమావేశంలో బార్ అసోషియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా అనేక సమస్యల కేసులను పరిష్కరించుకోవచ్చు అన్నారు. ప్రమాదాల ద్వారా మరణించిన కుటుంబాలు వీధిని పడకుండా బీమా సంస్థలతో వారికి పరిహారం చెల్లించడం జరుగుతుంది అన్నారు. ఈ అవకాశాన్ని కక్ష దారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కోర్టుల వల్ల అన్ని విధాలుగా నష్టం జరుగుతుందని, ప్రతి కక్షదారులు దృఢ సంకల్పతో లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోనుటకు ముందుకు వచ్చి పరిష్కరించుకోవలన్నారు గొప్ప మనసుతో ఎదుటి మనిషి తప్పును క్షమించిన చో సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొన్న కక్షిదారులకు, మెడికల్ క్యాంపు, త్రాగునీటి సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో పోలీసు, రెవిన్యూ, బి ఎస్ యన్ యల్,బ్యాంకు అధికారులు, చీట్ ఫండ్,బీమా సంస్థలు యాజమాన్యం,కక్షదారులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## త్వరలో వరద బాధితులకు
# నిత్యావసరాలు: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి-సూర్యా వాస్తవం :**
విజయవాడ వరద బాధితులకు పది కేజీలు పట్టే 120 బ్యాగ్‌ల రైస్‌ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు అందచేశారు. శనివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే నివాస ఆవరణలో బియ్యాన్ని జనశక్తి ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ నాయకులు అలహరి సుధాకర్, తోకల అశోక్‌లు అందించారు.
వీటితో పాటు గత వారం రోజులుగా నగరంలో నిత్యవసరాలను జనసేన పార్టీ యువ నాయకులు ఆరణి మదన్ నేతృత్వంలో సేకరిస్తున్నట్లు




ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. సుమారు యాభై లక్షల విలువ చేసే నిత్యావసరాలను ప్రత్యేక కిట్ ను ఏర్పాటు చేసి వాటిని నేరుగా వరద బాధితులకు అప్పగించనున్నట్లు ఆయన చెప్పారు. జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నిత్యావసరాలు వరద బాధితులకు అందిం చనున్నట్లు ఆయన చెప్పారు. వరద బాధితులకు అండగా నిలిచేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని ఆయన కోరారు.



## కాంగ్రెస్ పార్టీ
## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎమ్మెస్ బాబు

**బంగారు పాల్యం -సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చే రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా నియమితులయిన పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ని శనివారం ఉదయం 11 గంటలకి చిత్తూరులోని కాంగ్రెస్ కార్యాలయం నందు, బంగారుపాళ్యం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పుష్పగు చ్ఛమిచ్చి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి వారికి అభినం దనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు లక్ష్మీ ప్రసన్న కుమార్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రాణి యాదవ్, తవణంపల్లి మండల అధ్యక్షులు నరసింహ యాదవ్, ముంగరమడుగు ఎంపీటీసీ మొగిలయ్య, ముంగరమడుగు రామస్వామి,బంగారుపాలెం మాజీ మార్కెట్ డైరెక్టర్ ప్రకాష్, మహాసముద్రం జయచంద్ర,ఖాదర్బాషా,రాజా తదితరులు పాల్గొన్నారు

## నగరపాలక కార్యాలయంలో
## నూతన కమిషనర్ నరసింహ ప్రసాద్



**చిత్తూరు- సూర్యా వాస్తవం:** చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా నియమితులైన పి.నరసింహ ప్రసాద్ శనివారం నగరపాలక కార్యాలయానికి చేరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా పుంగనూరు కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న నరసింహ ప్రసాద్ ను చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా నియమించిన సంగతి తెలిసిందే. అయితే ఈ నెల 4వ తేదీన చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా చార్జ్ తీసుకున్న ఆయన నేరుగా విజయవాడ వరదల సహాయ చర్యల విధుల్లో చేరారు. అక్కడ విధులు ముగియడంతో శనివారం ఉదయం నగరపాలక సంస్థ కార్యాలయాన్ని చేరుకున్న నూతన కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ ను నగరపాలక అధికారులు స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వర రెడ్డి, ఆర్ఐలు అదామ్, గోవర్ధన్, యుడీఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, ఇతర ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

## వైభవోపేతంగా ఏడవ రోజు
## వినాయక స్వామి రథోత్సవం



**ఐరాల -సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం,ఐరాల మండలం, కాణిపాకం బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు రథోత్సవంపై సిద్ధి బుద్ధి వినాయకుడు భక్తులకు శనివారం కనువిందుగా దర్శనం ఇచ్చారు. రథోత్సవంపై మాడవీధుల్లో ఊరేగినసిద్ధి బుద్ధి వినాయకుడుఉత్సవ మూర్తులు సిద్ధి బుద్ధి వినాయక స్వామికి అభిషేకాలు, పూజలుచేశారు. రథోత్సవంపై అధిరోహించిన గణనాథుడు. కాణిపాకం బ్రహ్మోత్సవాల్లో రథోత్సవం చాలా ప్రాముఖ్యమైనది.ఈ రథోత్సవంలో వేల మంది భక్తులు తిలకించడం జరిగినది. రథోత్సవంపై మిరియాలు బొరుగులు భక్తులు సమర్పించారు. రథోత్సవం ముందు భాగంలో అశ్వాలు, వివిధ వేష అలంకరణలో దేవతామూర్తులు, భక్తులను ప్రత్యేక ఆకర్షణ కలిగించాయి.కోలాటాలు, మంగళ వాయిద్యాలు, కళాబృందాల నృత్యాలు, భజనలు మద్య కోలాహలంగా స్వామివారి వాహన సేవ అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.ఈ యొక్క రథోత్సవ కార్యక్రమాన్ని కాకర్ల వారి పల్లెకు చెందిన కే.మీనా కుమారి, కాణిపాకానికి చెందిన కే. పూర్ణ చంద్రారెడ్డి ఎక్స్ వి ఎం, కే.హరి ప్రసాద్ రెడ్డి వీరు రథోత్సవ కార్యక్రమాన్ని జరిపించారు.

## వరద బాధితులకు రూ .30వేల విరాళం

**- జిల్లా బీసీ సంక్షేమ సంఘం.....**




**కడప-సూర్య వాస్తవం:** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు ఆదేశాల మేరకు విజయవాడ వరద బాధితులకు రూ.30 వేల కడప జిల్లా బీసీ సంక్షేమ సంఘం, రాష్ట్ర అధ్యక్షుని ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందించడం జరిగినది .వరదలతో అత లాకుతులమైన బాధితులకు తమ వంతు సహాయం అందించడం జరిగినది. పాల్గొన్న దాతలు: గోవింద నాగరాజు, బత్తుల లింగమూర్తి, ములకాని త్రివిక్రమ్ యాదవ్, సునీల్ జయంత్, కళ్యాసుధాకర్,ఆర్ల గంగయ్య, పల్లా నరసింహులు, మునిరత్నం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హాలీవుడ్‌లో దేవర ప్రీమియర్

హైదరాబాద్-సూర్య వాస్తవం:



ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో కనిపించ౼నున్నారు. దేవర రెండు భాగాలుగా రూపొందుతోంది.

అందులో 'దేవర పార్ట్ 1'లోని సాంగ్స్ అన్నీ చార్ట్ బస్టర్‌గా నిలిచాయి. రీసెంట్‌గా ముంబైలో గ్రాండ్ లెవల్లో ట్రైలర్‌ను రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా ఈ ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అన్నీ భాషల్లో కలిపి మిలియన్స్ వ్యూస్‌తో ట్రైలర్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. దీంతో ఇప్పటికే సినిమాపై ఉన్న అంచనాలు నెక్స్ట్ లెవల్‌కు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో 'దేవర' ప్రీమియర్ షోను సెప్టెంబర్ 26 సాయంత్రం ఆరున్నర గంటలకు బియాండ్ ఫెస్ట్‌లో హాలీవుడ్, లాస్ ఏంజిల్స్‌లోని ఐకానిక్ ఈజిప్షియన్ థియేటర్‌లో ప్రదర్శించనున్నారు. బియాండ్ ఫెస్ట్ ఘనమైన సినిమా చరిత్రను కలిగిన ప్రతిష్టాత్మకమైన సినిమా వేదిక. ఇలాంటి వేదికలో రెడ్ కార్పెట్ ఈవెంట్ జరగటం గొప్ప విషయం. అలాగే ఇక్కడ ప్రీమియర్ కాబోతున్న తొలి భారతీయ సినిమాగా 'దేవర' అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఈ రెడ్ కార్పెట్ ఈవెంట్‌కు హాలీవుడ్‌కు చెందిన ప్రముఖ సినీ ప్రముఖులు హాజరు కాబోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈనెల 27న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది.

# చివరి సినిమాను ప్రకటించిన దళపతి విజయ్!

**హైదరాబాద్-సూర్య వాస్తవం:** తమిళ హీరో విజయ్ తన చివరి సినిమాను ప్రకటించారు. హెచ్. వినోద్ దర్శకత్వంలో 69వ సినిమాను చేయనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యానికి టార్చ్ బేరర్ త్వరలోనే రానున్నట్లు పేర్కొంది. ఈ సినిమాకు కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మాణ బాధ్యతలు చేపట్టగా, అనిరుధ్ మ్యూజిక్ అందించనున్నారు. ఈ చిత్రం తర్వాత ఆయన రాజకీయాల్లో క్రియాశీలకం కానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఇటీవల విడుదలైన 'ది గోట్' మూవీ తెలుగులో నిరాశపర్చింది.






# భిన్న సస్పెన్స్ థ్రిల్లర్

**హైదరాబాద్-సూర్య వాస్తవం:** హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా 'ఫియర్'. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా౹ఎ హరిత గోగినేని ఈ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నారు. ఈ సినిమా విడుదలకు ముందే వివిధ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌లో 60కి పైగా అవార్డ్‌లను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. శనివారం ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను డైరెక్టర్, కొరియోగ్రాఫర్ ప్రభుదేవా సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ ఆసక్తికరంగా ఉందన్న ఆయన చిత్ర యూనిట్‌కు బెస్ట్ విషెస్ అందజేశారు. ఒక చీకటి గదిలో హీరోయిన్ భయపడుతూ చూస్తున్న స్టిల్‌తో డిజైన్ చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. డిఫరెంట్ సస్పెన్స్ థ్రిల్లర్ కథతో రూపొందిన ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది.



జెపి(జయప్రకాష్), పవిత్ర లోకేష్, అనీష్ కురువిల్ల, షాయాజీ షిండే, సత్యకృష్ణ, సాహితి దాసరి, షాని తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్, అనూప్ రూబెన్స్, కెమెరా, ఐ ఆండ్రూ, లిరిక్స్ , కృష్ణ కాంత్, కొరియోగ్రఫీ, విశాల్, రచన, ఎడిటింగ్, దర్శకత్వం , డా. హరిత గోగినేని.



# హాకీ ఛాంపియన్స్ ట్రోఫీ

- ఎదురులేని హర్మన్‌ప్రీత్ సేన
- చివరి లీగ్‌లో పాకిస్తాన్‌పై 2-1గోల్స్‌తో గెలుపు
- సెమీస్‌లో భారత్ ఐ కొరియా
- జపాన్‌కు చైనా చెక్

**హాంగౌ(చైనా) సూర్య వాస్తవం:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత హాకీ జట్టుకు ఎదురులేకుండా పోయింది. ఇప్పటికే సెమీస్ బెర్త్‌ను ఖాయం చేసుకున్న హర్మన్‌ప్రీత్ సేన.. శనివారం పాకిస్తాన్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో 2-1గోల్స్‌తో విజయం సాధించింది. దీంతో భారత పురుషుల హాకీ జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంతో సెమీస్‌కు దూసుకెళ్లింది. తొలి గోల్‌ను పాకిస్తాన్ ఆటగాడు అహ్మద్ నదీమ్(9వ ని.) చేయడంతో ఆ జట్టు 1-0 ఆధిక్యతలో నిలిచింది. ఆ తర్వాత భారత్‌కు తొలి అర్ధభాగంలోనే రెండు పెనాల్టీ కార్నర్లు లభించగా.. ఆ రెండు పెనాల్టీలను హర్మన్ గోల్ చేయడంతో భారత్ 2-1గోల్స్ ఆధిక్యతలోకి దూసుకెళ్లింది. శనివారం జరిగిన రెండో మ్యాచ్‌లో ఆతిథ్య చైనా 2-0తో జపాన్‌పై విజయం సాధించింది.
దాంతో, మూడో స్థానంతో సెమీస్ బెర్తు దక్కించుకుంది. దీంతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న భారత్, నాలుగో స్థానంలో నిలిచిన కొరియాల మధ్య సెప్టెంబర్ 16న తొలి సెమీస్, పాకిస్థాన్, చైనా జట్ల మధ్య అదేరోజు రెండో సెమీస్ జరగనుంది. ఐదు, ఆరు స్థానాలకోసం జపాన్, మలేషియా జట్లు మరో మ్యాచ్‌లో పోటీపడనున్నాయి. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్‌కు లీగ్‌లో ఎదురులేకుండా పోయింది. తొలి పోరులో చైనాపై 3-0తో, జపాన్‌పై 5-1తో, కొరియాపై 3-1తో, మలేషియాపై 8-1గోల్స్‌తో భారత్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.



# సెంచరీల మోత

- ప్రతమ్ సింగ్, తిలక్‌వర్మ, అభిమన్యు ఈశ్వరన్ శతకాలు
- పటిష్ట స్థితిలో ఇండియా
- రెండో ఇన్నింగ్స్‌లో 380/3 డిక్లేర్డ్
- ఇండియా- డి లక్ష్యం 488
- ఇండియా-సి బౌలర్ అన్షుల్‌కు ఐదు వికెట్లు

**అనంతపురం-సూర్య వాస్తవం:** అనంతపురం ఆర్‌డిటి క్రీడా మైదానం వేదికగా జరుగుతున్న దులీప్ క్రికెట్ టోర్నీలో బ్యాట్స్‌మన్లు సెంచరీల మోత మోగించారు. శనివారం ముగ్గురు బ్యాట్స్‌మెన్‌లు సెంచరీలు కతం తొక్కారు. ఇండియా-ఎ, డి మ్యాచ్‌లో ఇండియా-ఎ జట్టు క్రీడాకారులు ప్రతమ్ సింగ్, తిలక్‌వర్మలు సెంచరీలు చేశారు. దీంతో ఇండియా -ఏ జట్టు పటిష్ట స్థితికి చేరుకుంది. ఇండియా- సి, బి జట్ల మధ్య జరిగిన మరో మ్యాచ్‌లో ఇండియా-బి జట్టు క్రీడాకారుడు అభిమన్యు ఈశ్వరన్ సెంచరీతో కదంతొక్కినా.. ఆ జట్టు ఇంకా ఎదురీదుతోంది. ఇండియా-సి బౌలర్ అన్షుల్ ఐదు వికెట్లు తీసుకున్నాడు.





## ఇండియా-ఎ 380/3

శనివారం మూడో రోజు ఓవర్‌నైట్ స్కోర్ 115/1తో ప్రారంభించిన ఇండియా-ఏ జట్టు 98 ఓవర్లలో రెండో ఇన్నింగ్స్‌లో 380/3 పరుగులు చేసి డిక్లేర్డ్ చేసింది. జట్టులో ప్రతమ్ సింగ్, తిలక్‌వర్మ సెంచరీలతో అదరగొట్టారు. ప్రతమ్ సింగ్ 189 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 122, తిలక్ వర్మ(నాటౌట్) 193 బంతుల్లో 9 బౌండరీలతో 111 పరుగులు చేశాడు. మరో బ్యాట్స్‌మెన్ శాశ్వత్ రావత్ 88 బంతుల్లో 64 (7 ఫోర్లు)తో అర్ధ సెంచరీ చేసి ఆకట్టుకున్నాడు. ఇండియా-డి జట్టు బౌలర్లలో సౌరభ్‌కుమార్ రెండు, శ్రేయస్ అయ్యర్ ఒక వికెట్ తీసుకున్నారు. మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకుని ఇండియా-ఎ జట్టు.. 488 పరుగుల భారీ లక్ష్యాన్ని ఇండియా-డి జట్టు ముందుంచింది. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో శనివారం మూడోరోజు ఆటముగిసే సమయానికి ఇండియా డి జట్టు 19 ఓవర్లలో వికెట్ నష్టానికి 62 పరుగులు చేసింది. జట్టులో యష్ దుబే 15, రికీ బురు 44 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. ఇండియా-ఎ బౌలర్ ఖలీల్ అహ్మద్ ఒక వికెట్ తీసుకున్నాడు.

## అభిమన్యు మెరుపు సెంచరీ

ఇండియా-సితో జరుగుతున్న మరో మ్యాచ్‌లో ఇండియా-బి కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ సెంచరీతో అదరగొట్టాడు. ఓపెనర్‌గా బరిలో దిగిన ఈశ్వరన్ చూడచక్కని షాట్లతో అలరించాడు. 262 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్సర్ సహా 143 పరుగులతో అజేయంగా క్రీజ్‌లో ఉన్నాడు. మరో ఓపెనర్ నారాయణ్ జగదీషన్ 70 పరుగులు చేశాడు. వీరిద్దరూ మినహా మిగతా బ్యాటర్లు రాణించలేదు. దీంతో ఆ జట్టు మూడోరోజు ఆటముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 101 ఓవర్లలో 7వికెట్లు కోల్పోయి 309 పరుగులు చేసింది. ఇండియా-బి జట్టు ఇంకా 216 పరుగులు వెనుకబడి ఉంది. ఇండియా-సి బౌలర్ అన్షుల్ కాంబోజ్ 5 వికెట్లు పడగొట్టాడు. ఇండియా-సి జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 525 పరుగులు చేసిన విషయం విధితమే.



## కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించిన సబ్ కలెక్టర్

**రైల్వే కోడూరు- సూర్య వాస్తవం:** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను సబ్ కలెక్టర్ శుక్రవారం సందర్శించి పలు విషయాలను చర్చిస్తూ, అనంతరం విద్యార్థులుతో ముచ్చటిస్తూ, మీరందరూ బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని రాజంపేట సబ్ కలెక్టర్ వైకోం నిదియా దేవి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాగా చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆమె కోరారు. ప్రతి విద్యార్థిని కష్టపడి చదివితే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆమె ఆకాంక్షించారు.

## కొనసాగుతున్న నిమజ్జన పర్వం



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** పట్టణంలోని పలు ప్రాంతాలలో కొలవుదీరిన బొజ్జగణపయ్యలను కొందరు ఉత్సవ కమిటీల వారు స్వామిని ఏడు రోజుల పాటు పూజించి శనివారం నిమజ్జనానికి తరలించారు. ఉదయం విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజించారు. మధ్యాహ్నం కొందరు కమిటీల వారు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఎనిమిదవ రోజు సందర్భంగా బొజ్జగణపయ్య విగ్రహాలను ట్రాక్టర్లలోకి ఎక్కించి డప్పు వాయిద్యాలు, బాణసంచా పేలుళ్ల మధ్య రంగులు చల్లుకుంటూ పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. ఉట్టికొట్టు కార్యక్రమం, డప్పువాయిద్యాలకు నృత్యం చేస్తూ ఆనందంగా గడిపారు. దారి వెంబడి భక్తులు కాయా కర్పూరాలను నైవేద్యంగా సమర్పించి మంగళహారతులు ఇచ్చారు. పెన్నానదీ, చాపాడు సమీపంలోని కాలువ, కామనూరు వద్ద ఉన్న కుందూనదిలో విగ్రహాలను ఇక సెలవంటూ వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేశారు. కాగా నిమజ్జనం నిర్వహించే ప్రాంతాలలో పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## వైభవంగా గణేష్ నిమజ్జనం వేడుకలు



**సిద్దవటం- సూర్యవాస్తవం:** మండలంలోని మాచుపల్లె గ్రామ పంచాయతీ పరిదిలోని శాంతినగర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి విగ్రహానికి శనివారం వైభవంగా నిమజ్జనం కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఎనిమిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో స్వామి వారి విగ్రహాన్ని పూలతో అలంకరించిన ట్రాక్టర్లో ఎక్కించి గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. దారి పొడవునా మహిళలకు స్వామి వారికి కాయ, కర్పూరాలను సమర్పించి తీర ప్రసాదాలను స్వీకరించారు. స్వామి వారి లడ్డు వేలం పాటను నిర్వహించగా కడపకు చెందిన కల్లూరి ప్రభాకర్రెడ్డి, మాజీ కార్పోరేటర్ నాగేశ్వరా బాబు మిత్ర బృందం రూ. 40వేలకు స్వామి వారి లడ్డును దక్కించుకున్నారు. తదనంతరం మాచుపల్లె గ్రామ సమీపం లోని పెన్నా నీటిలో స్వామివారిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## విఘ్నాదిపతిని సేవించిన ఎమ్మెల్సీ



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:**
విఘ్నాలు తొలగించి, శుభాలు కలిగించే గణేషుని పర్వదినం వినాయక చవితి వేడుకలలో భాగంగా శనివారం హైదరాబాద్ నగరం విశాల్ సంజీవని లోని తమ స్వగృహం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని వైఎస్ఆర్సిపి ఆంధ్రప్రదేశ్ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ సేవించారు. ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఆయన విఘ్నేశ్వరున్ని ప్రత్యేకంగా పూజించి తెలుగు రాష్ట్రాల ప్రజలను చల్లగా కాపాడాలని వేడుకున్నారు.

# ఆప్కాస్ సిబ్బంది బాధలు ప్రభుత్వానికి పట్టవా..?

**మదనపల్లె క్రైమ్ -సూర్య వాస్తవం:**





ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రిలో పనిచేస్తున్న 26 మంది ఆప్కాస్ సిబ్బంది కి పెండింగులో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 12వ రోజు నిరసనలు కొనసాగాయి. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ మదనపల్లి ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రిలో పని చేస్తున్న 26 మంది అవుట్ సోర్సింగ్ (ఆప్కాస్) సిబ్బంది లో నలుగురుకి 13 నెలలుగా, మరో 22 మందికి ఏడు నెలలుగా వేతనాలు రాలేదని, జీతాలు లేని కారణంగా ఆప్కాస్ సిబ్బంది కుటుంబ సభ్యుల పోషణ, పిల్లలు చదువులు, ఇంటి అద్దెలు చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగులో ఉన్న వేతనాలు చెల్లించాలని ఆప్కాస్ సిబ్బంది ఒకవైపు డ్యూటీలు చేసుకుంటూ మరోవైపు జీతాల కోసం వారం రోజులుగా ఆసుపత్రి ముందు నిరసనలు తెలియజేస్తున్నా స్థానిక ఆసుపత్రి సూపరింటెండెంట్ ఏమాత్రం పట్టించుకోవడం లేదని, ఆప్కాస్ సిబ్బంది పట్ల సూపరింటెండెంట్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అందుకనే ఈరోజు బిక్షం అడుక్కొని తినాల్సి వస్తుందని, దీనికి కారణం సూపరింటెంట్ నిర్లక్ష్యమే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పట్టణ కార్యదర్శి తిరుమల, సాంబశివ, కృష్ణప్ప, దేవా, మురళి, మేస్త్రి, సుబ్రమణ్యం, మృదుల, మాధవి, రేవతి, తులసి, ప్రభావతి, ఉష, చంద్రిక, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి గాలిలో కలసిన బాలుడి ప్రాణం





**మదనపల్లె క్రైమ్- సూర్య వాస్తవం :**
తంబళ్లపల్లె మండలంకొని దాదంవారిపల్లె మిట్ట వద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటోలో నుంచి పడి బాలుడు దుర్మరణం చెందాడు. ఈ విషాదకర ఘటనపై వివరాలు.. తంబళ్లపల్లె మండలం, ఆర్ ఎన్ తాండాకు చెందిన దంపతులు మహేష్ నాయక్, రెడ్డెమ్మ లు తన కొడుకు ముఖ్య అక్షయ నాయక్(10) పుంగనూరు మండలం, సుగాలి మిట్టలో వుంటూ ఆటో నడుపు కోవడం, చిరు వ్యాపారం చేసుకుంటూ పిల్లల్ని చదివించు కుంటున్నారు. ఈ క్రమంలో వారం క్రితం ఆర్ ఎన్ తండా గ్రామంలో జరిగిన పండుగకు భార్య భర్తలు వచ్చారు. పండుగ చూసుకొని తిరిగి సుగాలిమిట్టకు వారి ఆటోలోనే వెళుతుండగా, ఆటో నడుపుతున్న తండ్రి పక్కనే బాలుడు అక్షయ నాయక్ కూర్చొన్నాడు.

ఆటో దాదంవారిపల్లె మిట్ట వద్దకు రాగానే గుంతల రోడ్డులో వెళ్తున్న ఆటోలోంచి బిడ్డ ప్రమాద వశాత్తు అదుపు తప్పి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే బాదితు న్ని ఆదే ఆటోలోనే స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి మృతి చెందాడని తెలిపారు. బిడ్డ మరణ వార్త తెలియగానే తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గుండెలు బాదుకోవడం స్థానికుల హృదయాలను కలిసివేసింది తంబళ్లపల్లె పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్ హెచ్ రోడ్డు పనుల్లో అపశృతి..

**- టిప్పర్ లోని రాళ్లు మీద పడి బీహార్ వ్యక్తి మృతి**

**- మరో ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు**





**మదనపల్లె క్రైమ్ -సూర్య వాస్తవం:**
జాతీయ రహదారి పనులు చేస్తున్న కార్మికులపై ప్రమాదవశాత్తు టిప్పర్ లో నుండి రాళ్లు పడి ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరిని జిల్లా ఆస్పత్రిలో చికిత్సలు అందించి అక్కడి నుంచి తిరుపతికి తరలించారు.. బి కొత్తకోట మండలంలో శనివారం జరిగిన ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు.. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గంలోని బి కొత్తకోట మండలం, తుమ్మనం గుట్ట వద్ద శనివారం మధ్యాహ్నం జాతీయ రహదారి పనుల్లో అపశృతి చోటు చేసుకుంది. టిప్పర్ లోని రాళ్లను అన్లోడ్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కార్మికుల మీద పడడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డారు. బాధితులను వెంటనే కంపెనీ వాహనములో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా బీహార్ రాష్ట్రం, గోపాల్ గంజ్ జిల్లా, లాక్వార్ గ్రామానికి చెందిన అమర్ సింగ్ కుమారుడు అతుల్ కుమార్ సింగ్ (45), మార్గమధ్యంలోనే మృతి చెందాడని పరీక్షించిన డాక్టర్లు తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ మరో ఇద్దరిలో, అదే ఊరికి చెందిన పంకజ్ కుమార్ సింగ్ (43) మహారాష్ట్రకు చెందిన రామ్ ధ్యాన్ (45)లను ప్రథమ చికిత్సలు అందించిన డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం వారిని వెంటనే తిరుపతి రుయాకు రిఫర్ చేశారు. కంపెనీ సిబ్బంది వారిని వెంటనే తిరుపతి రొయ్య ఆసుపత్రికి ప్రైవేటు వాహనంలో తరలించారు. ఈ విషయమై బి కొత్తకోట సిఐ రాజారెడ్డి మాట్లాడుతూ.. ముంబై టు చెన్నై జాతీయ రహదారి నాలుగు రోడ్ల పనులకు ఓ కంపెనీలో మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాల కార్మికులు పదుల సంఖ్యలో పనిచేస్తున్నారన్నారు. రోజు మాదిరిగానే శనివారం పక్కనున్న గుట్టల నుంచి టిప్పర్లతో బండరాలను తీసుకువచ్చి రోడ్డులోని గుంతలను పూడ్చుతుండగా, టిప్పర్లోని రాళ్లు కార్మికులపై పడ్డాయన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు గాయపడ్డ వారిని కంపెనీ వాహనములో హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి బీహార్ రాష్ట్రానికి చెందిన అతుల్ కుమార్ సింగ్ చనిపోయాడని చెప్పారు. మరో ఇద్దరు పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్లు తిరుపతికి రిఫర్ చేశారు. బి.కొత్తకోట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు..



### భాజాపాలో సభ్యత్వం పొంది

# దేశ పురోగతిలో భాగస్వామ్యం అవ్వండి

**- రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి బిట్ర శివ నారాయణ**



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:**
భాజాపా లో సభ్యత్వం పొంది దేశ పురోగతిలో భాగస్వామ్యం అవ్వాలని రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి బిట్ర శివ నారాయణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక టిటిడి కళ్యాణమండపంలో భాజాపా సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొని, శక్తి కేంద్ర ఇంచార్జిలను ఉద్దేశించి ప్రసంగించారు. కడప జిల్లా భాజాపా సహ ప్రముఖ్, రాష్ట్ర మహిళా మోర్చా కోశాధికారి సి.వి.జయలక్ష్మి ఆధ్వర్యంలో జమ్మలమడుగు, ప్రొద్దుటూరు లోని శక్తి కేంద్రం ఇంచార్జి లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా పాల్గొన్న రాష్ట్ర బీజేపీ నాయకులు బిట్రా శివ నారాయణ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా భాజాపా విస్తృతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిందని, ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. రాష్ట్రం లో భాజాపా ఓట్ల శాతం పెరిగిందని గుర్తుచేశారు. భాజాపా పార్టీ ని దేశ వ్యాప్తంగా మరింత పటిష్టం చేసే కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ ఒక యజ్ఞం లాగా ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భాజపా జిల్లా అధ్యక్షుడు శశి భూషణ్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి లో సభ్యత్వం చేరడం దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవడమే అన్నారు. జిల్లా వ్యాప్తంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం అద్భుతంగా సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, గజ్జల రామకృష్ణారెడ్డి హరినరాయణ, గొర్రె శ్రీనివాసులు, బొమ్మన సుబ్బారాయుడు, కోనేటి ప్రదీప్ రెడ్డి, వంకదార నరేంద్ర, కొండయ్య, శ్రావణి, గౌరీ శంకర్, కుమారి, సుబ్రమణ్యంలతో పాటు పెద్ద సంఖ్యలో భాజాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 6 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్
## -7800 నగదు స్వాధీనం
## - ఎస్ ఐ ఎస్. వినోద్ కుమార్

**దువ్వూరు- సూర్య వాస్తవం:** ఆరు మంది పేకాటరాయుళ్ల లను అరెస్ట్ చేసి వీరి వద్ద నుంచి7800 నగదు స్వాధీనం చేసుకున్నట్లు దువ్వూరు ఎస్ ఐ ఎస్. వినోద్ కుమార్ తెలిపారు. శనివారం దువ్వూరు మండలంలోని గుడిపాడు గ్రామానికి తూర్పు వైపు కంపచెట్లలో పేకాట ఆడుతున్న ఆరు మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 52 పేకాట ముక్కలు, 7800 రూపాయలు నగదు స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

## ఘనంగా ఆసార్-ఎ-షరీఫ్
## ఉరుసు మహోత్సవాలు



**సిద్దవటం- సూర్యవాస్తవం :** మండలకేంద్రమైన సిద్దవటం ఫత్తుమియా మస్జిద్‌లో పీఠాధిపతి సయ్యద్ అబ్దుల్ అజీజ్ ఖాద్రి ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఆసార్-ఎ-షరీఫ్ ఉరుసు మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆసార్-ఎ-షరీఫ్ సంధర్భముగా మహమ్మద్ ప్రవక్త వస్తు విశేషాలను భక్తుల ఎదుట ప్రదర్శించారు. ఆన్ హజరత్ సలల్లాహు అలైహి వసల్లం వారి మొయే ముబారక్, తాజ్ ముబారక్, గల్ఫ్ ముబారక్, కమలి ముబారక్, జుబ్బా ముబారక్, రుమాల్ ముబారక్, సుజని ముబారక్,హజరత్ సయ్యద్ అమీరుల్ మోమినీన్ అలి ఇబ్నె అబి తాలిబ్ (రజి. అ.) వారి తాజ్ ముబారక్ జుబ్బా ముబారక్, దస్తార్ ముబారక్.హజరత్ సయ్యదనా బీబి ఫాతిమా (రజి. అ.) వారి చాదర్ -ఎ-ముబారక్ హజరత్ సయ్యద్ ఇమామ్ హుస్సేన్ (రజి. అ.) వారి స్వహస్తముతో వ్రాసిన లేఖ ముబారక్ హజరత్ సయ్యద్ మహబూబ్ - ఎ - సుబహాని (ఖుద్ సిల్లాహు సిర్రహుల్ అజీజ్) వారి తాజ్ ముబారక్, జుబ్బా ముబారక్, శైలి ముబారక్, దస్తార్ ముబారక్, పంఖా ముబారక్, మొయే ముబారక్‌ను భక్తుల ఎదుట ప్రదర్శించారు.

## గాయపడిన బాల సుందరం
## చికిత్స పొందుతూ మృతి..!

**దువ్వూరు -సూర్య వాస్తవం:** మండల పరిధిలోనిఇడమడక గ్రామ సమీపంలోని కేసీ కెనాల్ దగ్గర ఈ నెల 9వ తేదీన వినాయక నిమజ్జనం సందర్భంగా రోడ్డుకు ఎడమవైపు వెళుతున్న ఇడమడక గ్రామానికి చెందిన చెంచుగాల్ల బాల సుందరం (45) అను అతన్ని అదే గ్రామానికి చెందిన నరసింహులు అను వ్యక్తి మోటార్ సైకిల్‌తో తగిలించగా తీవ్రంగా గాయాలు పాలై చికిత్స పొందుతూ మరణించారని పోలీసులు తెలిపారు. గాయపడిన బాల సుందరం ను ఆ వెంటనే ప్రొద్దుటూరు హాస్పిటల్‌కి తరలించగా, తదుపర అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్ కర్నూలుకు వెళ్ళగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం చనిపోయినాడన్నారు. దీనిపై ఈ మేరకు చనిపోయిన వ్యక్తి తండ్రి తిరుపాలు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్ట్ మార్ట్ చేపించడం జరిగిందని పోలీసులు తెలిపారు.

## బాలినేనికి బుజ్జగింపులు



**ఒంగోలు-సూర్య వాస్తవం:**ఏపీ రాజకీయాల్లో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి హాట్‌టాపిక్ మారారు. వైసీపీ అధిష్టానంతో విభేదించి పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారనే ప్రచారం కాకరేపుతోంది. నేడో రేపో పార్టీ మారతారని జోరుగా టాక్ నడుస్తోంది. అంతేకాదు.. పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నా బాలినేని ఖండించకపోవడంతో ఊహాగానాలకు మరింత ఊతమిచ్చినట్లు అవుతోంది. దాంతో.. బాలినేని వైసీపీకి గుడ్ బై చెప్పడం ఖాయమని కామెంట్స్ తెరపైకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే.. బాలినేనిని బుజ్జగించేందుకు వైసీపీ ముఖ్యనేతలు రంగంలోకి దిగారు.

# ఫాస్ట్ ఫుడ్ వేగంగా వస్తుంది.. అనర్థాలు తెస్తుంది...

### - జంక్ ఫుడ్ వల్ల హానికరమైన ప్రభావాలు



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** ఫాస్ట్ ఫుడ్ ఇది నేటి యువత నుండి బిజీగా ఉద్యోగాలు చేసే ప్రతి ఒక్కరి ట్రెండ్... కానీ నిపుణులు మాత్రం ఫాస్ట్ ఫుడ్ వేగంగా వస్తుంది.. అనర్థాలు తెస్తుంది. జంక్ ఫుడ్ వల్ల హానికరమైన ప్రభావాలు వుంటాయని చెబుతున్నారు. మరి తెలుసుకుందామా. ఉద్యోగానికి వెళ్తూ మార్గం మధ్యలో తక్షణ బ్రేక్‌ఫాస్ట్‌ను తీసుకోవడమే నేటి సరికొత్త బ్రేక్‌ఫాస్ట్ ట్రెండ్. అలాగే, ఇంట్లో చేసిన ఆరోగ్యకరమైన భోజనం కూడా మీకు నచ్చిన ఫాస్ట్-ఫుడ్ సెంటర్ల నుండి ఈజీగా రీప్లేస్ చేయబడుతుంది. ఈ రోజుల్లో పిల్లలు ఎక్కువగా ఇలాంటి ఆహారాలను ఇష్టపడు తున్నారు, తద్వారా వారి పోషణ అవసరాలను తీర్చుకో వడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది కేవలం మీకు సంతృప్తిని ఇచ్చే రుచి కోసమే కావచ్చు కానీ, ఈ జంక్ ఫుడ్‌లో అతి తక్కువ పోషణ విలువలు ఉంటాయి. మన బిజీ షెడ్యూల్లో తరచుగా జంక్ ఫుడ్‌ను ఆదరిస్తాము. అయితే, రెగ్యులర్‌గా దీనిని తీసుకోవడం వల్ల శరీరానికి తీరని నష్టం జరుగుతుంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే వీటిని ఫ్యాటెనింగ్ ఫుడ్స్ అంటాము, ఇవి శరీరంలో కొవ్వును ఏర్పరచడమే కాకుండా, ఇతర తీవ్ర ప్రభావాన్ని కలిగిస్తాయి. జంక్ ఫుడ్ యొక్క కొన్ని హానికరమైన ప్రభావాలను చూద్దాం, ఇది మీ శరీరం, మెదడు పై ప్రభావం చూపుతుంది.

**ఊబకాయం:**
జంక్ ఫుడ్ యొక్క అత్యంత సాధారణ మరియు గుర్తించదగిన ప్రభావాల్లో ఊబకాయం పెరుగుదల కూడా ఒకటి. జంక్ ఫుడ్‌లో ముఖ్యంగా చక్కెర, కేలరీలు మరియు కొవ్వులు ఉంటాయి, ఇవి ప్రధానంగా బరువు పెరుగుదలకు కారణమవుతాయి. అంతేకాకుండా, మధుమేహం, కీళ్ల నొప్పులు మరియు వివిధ గుండె జబ్బులు లాంటి అనేక సమస్యలకు ఊబకాయం ప్రారంభ దశ అని చెప్పుకోవచ్చు.

**అభ్యాసం ,జ్ఞాపకశక్తి సమస్యలు:**
అధిక మోతాదులో చక్కెరలు, కొవ్వులను తీసుకోవడం అనేది, అభ్యాసం మరియు జ్ఞాపకశక్తిని ఏర్పరచే మెదడు పనితీరును ప్రభావితం చేస్తుంది. ఈ దృగ్విషయాన్ని ముఖ్యంగా పెరుగుతున్న పిల్లల్లో గమనించవచ్చు, ముఖ్యంగా వారిలో జ్ఞాపక శక్తి అధికంగా ఉంటుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ద్వారా దీనికి మరింత మద్దతు లభించింది, ఇక్కడ జంక్ ఫుడ్ వినియోగం అనేది పేలవమైన అభిజ్ఞాన పరీక్షా ఫలితాలకు దారితీసిందని కొనుగొనడం జరిగింది. మెదడులోని హిప్పోకాంపస్ అనే భాగం ఆకస్మిక ఫలితాలను ప్రదర్శిస్తుంది, ఇది మీ జ్ఞాపకశక్తికి , గుర్తింపు కోసం బాధ్యత వహిస్తుంది.

**ఆకలి లేకపోవడం, జీర్ణశక్తి కోల్పోవడం:**
జంక్ ఫుడ్ యొక్క చెడు ప్రభావాల్లో ఒకటి అతిగా తినడం. తమ రక్తంలోని చక్కెర స్థాయిల్లో హెచ్చుతగ్గుల కారణంగా, ఒకరు అవసరమైన దానికంటే ఎక్కువగా తింటారు. ఇది మెదడుకు సాధారణ అవసరాల కంటే ఎక్కువ ఆహారాన్ని తీసుకోవాల్సిందిగా ఆదేశిస్తుంది. అంతేకాకుండా, అలాంటి ఆహారాన్ని జీర్ణం చేయడంలో కూడా సమస్యలు తలెత్తుతాయి, ఇవి జంక్ ఫుడ్ వినియోగం యొక్క హానికరమైన ప్రభావాలతో జోడించబడతాయి.

**మానసిక ప్రభావం డిప్రెషన్ :**
జంక్ ఫుడ్స్ యొక్క అదనపు వినియోగం, మీ మెదడుకు సంబంధించిన రసాయన కూర్పును మారుస్తుంది. ఈ మార్పు మీ శరీరాన్ని అలాంటి జంక్ ఫుడ్ పై మరింతగా ఆధారపడేలా చేస్తుంది మరియు వాటినే ఎక్కువగా తీసుకునేలా మిమ్మల్ని ప్రేరేపిస్తుంది. ఇది దాదాపుగా ఒక వ్యసనం మాదిరిగా పనిచేస్తుంది, ప్రజలు బానిసలుగా మారిపోతారు మరియు తద్వారా డిప్రెషన్?కు లోనవుతారు. ఇది శరీరంలో హార్మోనల్ అసమతుల్యతను కలిగిస్తుంది, అలాగే, ఆ జంక్ ఫుడ్‌ను మరింతగా తీసుకోవడానికి దారి తీస్తుంది.మరి ఇన్ని అనర్థాలు కలిగిన ఈ ఫాస్ట్ ఫుడ్ ను వదిలేసి ఆరోగ్యకరంగా నేటి నుండి జీవిద్దామా.

# 528 కోట్ల ఆదాయంతో బెజవాడ రైల్వే స్టేషన్

**విజయవాడ-సూర్య వాస్తవం:**
దేశంలోనే విజయవాడ రైల్వే స్టేషన్ కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. భారీగా రైళ్లు, ఆదాయం ఉండే స్టేషన్ విజయవాడ. దేశంలోని అన్ని కీలక ప్రాంతాలకు విజయవాడ నుంచి రైళ్లు ఉంటాయి. ఈ విజయవాడ రైల్వే స్టేషన్ కొత్తగా మరో ఘనతను సాధించింది. ఔఉ-1హోదాను సాధించింది. విజయవాడ రైల్వే స్టేషన్ ఆదాయం ఎంతో తెలుసా..అక్షరాలా 528 కోట్లు. ఆంధ్ర ప్రదేశ్ లో తమ పరిధి లోని రైల్వే స్టేషన్ లలో ఇంత ఆదాయం వేరే ఏ స్టేషన్ కూ లేదు. ఈ విషయాన్ని దక్షిణ మధ్య రైల్వే లోని విజయవాడ డివిజనల్ మేనేజర్ నరేంద్ర పాటిల్ తెలిపారు. ఆదాయం ఐదువందల కోట్లు దాటడంతో విజయవాడ రైల్వే స్టేషన్ కు ప్రతిష్మాత్మక ఔఉ -1 హోదా లభించింది. దక్షిణ మధ్య రైల్వే లో ఇంతకుముందు సికింద్రాబాద్ స్టేషన్ కు మాత్రమే ఈ హోదా ఉండేది. విశాఖ పట్నం రైల్వే స్టేషన్ కు కూడా ఈ హోదా లభించింది అనీ అయితే అది ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ లోనికి వస్తుంది అని రైల్వే శాఖ తెలిపింది.ఔఉ-1 కేటగిరీ లో చేరాలంటే ఒక ఆర్థిక సంవత్సరం లో కనీసం 500 కోట్ల ఆదాయం లేదా రెండు కోట్ల మంది ప్రయాణికుల రాకపోకలు ఒక రైల్వే స్టేషన్ లో నమోదు కావాలి. అప్పుడే ఔఉ -1 ( నాన్ సబర్బన్ గ్రూప్ ) కేటగిరీ ఇస్తారు.

ఈ విధానాన్ని 2017-18 లో ప్రవేశ



పెట్టారు. అయితే విజయవాడ రైల్వే స్టేషన్ కొద్దిలో ఔఉ -1 కేటగిరీ కోల్పోయి ఔఉ 2 కేటగిరీ లోనే ఉండిపోయింది. ఐదేళ్ళ తర్వాత అంటే 2023-24 ఆర్థిక సంవత్సరం లో మాత్రం ఏకంగా 528 కోట్ల ఆదాయం తో పాటు కోటీ అరవై ఎనిమిది లక్షల మంది ప్రయాణికుల రాకపోకలు నమోదు కావడం తో తాజాగా ఔఉ -1 కేటగిరీ నీ పొందింది. దేశం మొత్తం మీద కేవలం 28 రైల్వే స్టేషన్ లకు మాత్రమే ప్రస్తుతం ఈ హోదా ఉందని విజయవాడ నరేంద్ర పాటిల్ చెప్పారు. దక్షిణ మధ్య రైల్వే లో సికింద్రాబాద్ తర్వాత ఔఉ-1 హోదా సాధించిన రెండవ స్టేషన్ విజయవాడ రైల్వే స్టేషన్ గుర్తింపు పొందింది. ఉత్తమసేవలు, ప్రయాణికుల సంతృప్తితో మెరుగైన ఫలితాలు సాధిం?చరు. భారతదేశంలోని ఉత్తర, పశ్చిమ ఉ తూర్పు భాగాలకు భౌగోళికంగా వ్యూహాత్మక స్థానంగా విజయవాడ ఉంటుంది. దేశంలోని అన్ని ప్రాంతాలు ఒకదానితో మరొకటి అనుసంధానానికి గేట్‌వేగా విజయవాడ రైల్వే స్టేషన్ గుర్తింపు పొందింది. భారతీయ రైల్వేలలో అత్యంత రద్దీగా ఉండే జంక్షన్‌లలో ఒకటిగా ఘనమైన చరిత్ర విజయవాడకు ఉంది. విజయవాడ స్టేషన్ గుండా డైలీ..వీక్లీ ట్రైన్స్ అన్నీ కలిపి ప్రతీ రోజూ 250 రైళ్లు 70 వరకూ గూడ్స్ ట్రైన్ లూ రాకపోకలు సాగిస్తుంటాయి. దేశం లోని నార్త్,సౌత్,ఈస్ట్ భాగాలకు కేంద్రంగా విజయవాడ రైల్వే స్టేషన్ సేవలు అందిస్తుంది. అలాగే " దివ్యాంగ జన ఫ్రెండ్లీ స్టేషన్ " గా కూడా విజయవాడ రైల్వే స్టేషన్ గుర్తింపు పొందింది. వారికోసం ప్రత్యేక లిఫ్ట్ లు, ఎస్కెలేటర్స్, వీల్ చైర్లు, మెడికల్ ఫెసిలిటీస్ ఉన్నాయఔబణ -1 కేటగిరీ వల్ల స్టేషన్ అభివృద్ధికి అదనపు బడ్జెట్ హైఫై వసతులు, డిమాండ్ కు తగినన్ని క్రొత్త రైళ్లు కేటాయింపు లాంటి ప్రయోజనాలు ఉంటాయి. ఏపీలో అతిముఖ్యమైన రైల్వే స్టేషన్ గా ఉన్న విజయ వాడ స్టేషన్ డెవలప్ మెంట్ కు ఈ కేటగిరీ రావడం చాలా అవసరం అని ఆఖీఓ నరేంద్ర పాటిల్ చెప్పారు.

# లండన్ టూరుకు జగన్ బ్రేక్ నా...

**గుంటూరు-సూర్య వాస్తవం:**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి లండన్ పర్యటనపై ఇంకా స్పష్టత లేదు. షెడ్యూల్ ప్రకారం ఆయన మూడో తేదీన లండన్ కు వెళ్లాల్సి ఉంది. లండన్ లో ఉన్న తన కుమార్తెల్లో ఒకరి పుట్టిన రోజు వేడుకలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు నుంచి పర్మిషన్ తీసుకున్నారు. 25వ తేదీ వరకూ ఆయనకు లండన్ లో పర్యటించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు కానీ అనూహ్యంగా పాస్ట్ పోర్టు సమస్య వచ్చి పడింది.

సీఎంగా ఉన్నప్పుడు లభించిన డిప్లొమాటిక్ పాస్ పోర్టు రద్దు కావడతో జనరల్ పాస్ పోర్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు. సీబీఐ కోర్టు ఆయనకు ఐదేళ్ల పాటు పాస్ పోర్టు ఇచ్చేందుకు అంగీకరించింది. అయితే ఆయనపై విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో ప్రస్తుత మంత్రి పొంగూరు నారాయణ... గతంలో ఓ పరువు నష్టం కేసు దాఖలు చేశారు. అది విచారణలో ఉంది. ఈ కారణంగా పాస్ పోర్టు కోసం ఎన్వోసీ కావాలంటే..



కోర్టుకు హాజరై పూచికత్తు సమర్పించాలని..అలాగే పాస్ పోర్టును ఏడాదికి మాత్రమే ఇవ్వాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఈ ఆదేశాలు నచ్చలేదు. ఆయన హైకోర్టులో పిటిషన్ వేశారు. జగన్ పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు గత బుధవారం తీర్పు వెలువరించింది. జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్ల పాటు పాస్ పోర్టు ఇచ్చేందుకు అంగీకరించింది. అయితే ఆయన ఇందు కోసం స్వయంగా ప్రజా ప్రతినిధుల కోర్టుకు వెళ్లి రూ. ఇరవై వేల రూపాయల పూచీకత్తును సమర్పించాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ విషయంలో మినహాయింపు ఇవ్వలేమని తెలిపింది.అయినా జగన్మోహన్ రెడ్డికి కోర్టుకు వెళ్లి పూచికత్తు సమర్పించలేదు. దీంతో పాస్ పోర్టు అంశం తేలలేదు. ఇప్పుడు వరద ప్రాంతాల పర్యటనలకు వెళ్లారు. జగన్ కు కోర్టుకు వెళ్లి పూచికత్తు సమర్పించడం ఇష్టం లేదని అందుకే వెళ్లలేదని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.

కుమార్తె పుట్టిన రోజు కూడా ముగిసిపోయినందున ఇప్పుడు లండన్ కు వెళ్లాల్సిన అవసరం లేదని..పైగా కోర్టు ఇచ్చిన గడువులో సగం రోజులు పూర్తయిపోయాయని.. ఒక వేళ వెళ్లినా ఎక్కువ రోజుల ఉండలేరు కాబట్టి..మరోసారి కోర్టు పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుంది. అందుకే లండన్ పర్యటనను జగన్ ఇప్పటికి అయితే జగన్ వాయిదా వేసుకున్నారని తర్వాత పాస్ పోర్టు సమస్య పరిష్కారం అయిన తర్వాత మరోసారి కోర్టుకు విజ్ఞప్తి చేసుకుని వెళ్తారని అంటున్నారు. పార్టీ కార్యాలయంలో రోజూ నేతలతో సమావేశమవుతున్న జగన్ జిల్లాల అధ్యక్షుల్ని నియమించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాల అధ్యక్ష బాధ్యతల్ని సీనియర్లకు ఇవ్వాలని అనుకుంటున్నారు.

## నష్టపోయిన రైతులకు
# నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి

### - సీపీఐ రాజాసాహెబ్



**పత్తి కొండ టౌన్-సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా రైతు సంఘం పంటల పరిశీల బృందం 2024 ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులు వేసుకున్న పంటలకు నష్టపరిహారం మరియు పంటల భీమా ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రంజిత్ భాష వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి సభ్యులు డి రాజా సాహెబ్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్ మాట్లాడుతూ..... ఈ సంవత్సరం జూన్,జూలైలో కొద్దిపాటి వర్షంతో రైతులు కొర్ర,సజ్జ, కంది,మినుములు,ఆముదం,వేరుశనగ,పత్తి,మిరప, ఉల్లి తదితర పంటలు వేసుకున్నారు. 40 రోజులు వర్షం రాని కారణంగా పంటల దెబ్బతిన్నాయి. తర్వాత మరికొద్ది పాటి వర్షంతో పంటలు అప్పట్లో బాగా ఉన్నాయని ఆగస్టు నెలలో ఎడతెరిపి లేకుండా తుఫానులు,అధిక వర్షాల వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని వారు తెలిపారు. సెప్టెంబర్ 10 న కర్నూలు జిల్లా కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, పత్తికొండ,ఆలూరు, దేవనకొండ, ఆస్పరి మండలాల్లో రైతు సంఘ బృందం పంటల పరిశీలన చేపట్టిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. కర్నూలు జిల్లా అంతట అధిక వర్షాల వల్ల రైతులు వేసుకున్న పంటలు కొర్ర,సజ్జ, వేరుశనగ,ఆముదం,ఉల్లి, టమాటా, పత్తి ,మిరప, తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పెట్టుబడి ఖర్చులు కూడా రావని రైతులు రైతు సంఘం బృందానికి తెలిపారని వారు చెప్పారు. కావున జిల్లా అధికార యంత్రాంగం రెవెన్యూ, అగ్రికల్చరర్ అధికారులు క్షేత్రస్థాయిలో పంటలు పరిశీలన జరిపి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపాలని వారు కోరారు. నష్టపోయిన పంటలకు కొర్ర సజ్జ,కంది, వేరుశనగ,ఆముదం, మినుములు తదితర పంటలకు ఎకరాకు 20 వేల చొప్పున,ఉల్లి,మిరప, పత్తి, ఉద్యానవన పంటలకు 40 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని వారు కోరారు. అదేవిధంగా రైతులు వేసుకున్న పంటలన్నిటికీ పంటల భీమా వర్తింపచేయాలని వారు తెలిపారు. రైతులు ఖరీఫ్ లో ఈ సంవత్సరం తీసుకున్న పంట రుణాలు పూర్తిగా మాఫీ చేయాలని వారు కోరారు. అదేవిధంగా రైతులు రబీలో వేసుకోబోయే పంటలకు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు ఉచితంగా ఇవ్వాలని వారు తెలిపారు. అదేవిధంగా కేడిసిసి బ్యాంకు ల్లో రైతులకు ఖరీఫ్ లో పంట రుణాలు ఇవ్వలేదని,ఈ రబీ సీజన్లో అయినా రైతులకు పంట రుణాలు త్వరితగతిన ఇవ్వాలని కోరారు. హంద్రీ నది కింద లోతట్టు ప్రాంతాలలో రైతుల వేసుకున్న పంటలు పూర్తి గా నీట మునిగి పంటలు దెబ్బతిన్నాయి. పూర్తిస్థాయిలో నష్టపరిహారం ఇవ్వాలని వారు తెలిపారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దంబళం. శ్రీనివాసరావు, ,జిల్లా సమితి సభ్యులు సురేంద్ర యాదవ్, మల్లికార్జున యాదవ్, రమేష్ పాల్గొన్నారు.

# జనసేన గూటికి సామినేని..?

**విజయవాడ-సూర్య వాస్తవం**



వైసీపీలో కీలక నేతలు ఒక్కొక్కరుగా తప్పుకుం టున్నారు. ఇప్పటికే మాజీ మంత్రులు ఆళ్ల నాని, మోపిదేవి వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యేలు మద్దాల గిరి, కిలారి రోశయ్య, పెండెం దొరబాబు రాజీనామాలు చేశారు. ఇక నేడే రేపో మాజీ మంత్రి బాలినేని బైబై చెప్పేస్తారని ఊహాగానాలు వినిపిస్తుండగా, తాజాగా మరో పేరు తెరపైకి వచ్చింది. ఎన్నికల్లో ఓటమి తర్వాత నైరాశ్యంలో కూరుకుపోయిన వైసీపీకి షాక్‌నిస్తూ ఉమ్మడి కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కూడా ఫ్యాన్ పార్టీకి గుడ్ బై చెప్పే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గత ప్రభుత్వంలో విప్‌గా పనిచేసిన ఉదయభాను మంత్రి పదవి రాలేదని చాలా కాలంగా అసంతృప్తితో ఉన్నారంటున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇక పార్టీ కోలుకుంటుందా? లేదా? అన్న టెన్షన్‌తో పక్క చూపులు చూస్తున్నట్లు చెబుతున్నారు. 1999లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఉదయభాను మొత్తం మూడు సార్లు శాసనసభ్యుడిగా సేవలు అందించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌కు అత్యంత సన్నిహితుడైన ఉదయభాను?. వైఎస్ మరణాంతరం వైసీపీలో చేరారు. ఆ పార్టీ ఆవిర్భావం నుంచి అధినేత జగన్‌తోనే ఉన్నారు. గత ప్రభుత్వంలో జగన్ తనను మంత్రి చేస్తారని ఆశించారు ఉదయభాను. తొలి విడతలో దక్కపోయినా, రెండో విడతలోనైనా మంత్రి పదవి ఇస్తారని కలలు కన్నారట? కానీ, కృష్ణా జిల్లాలో తనకంటే జూనియర్లకు.. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవినిచ్చిన జగన్ తనను పట్టించుకోలేదనే అసంతృప్తిలో కొంతకాలంగా పార్టీపై వ్యతిరేకత పెంచుకున్నట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో కూడా తప్పనిసరి పరిస్థితుల్లో వైసీపీలో కొనసాగి పోటీ చేయాల్సి వచ్చిందంటున్నారు. ఎన్నికలకు ముందే పార్టీ మారిపోదామనే ఆలోచన చేసినా కుదరలేదని, ఇక ఆలస్యం చేయడం నష్టమనే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం జగ్గయ్యపేట నియోజకవర్గ రాజకీయ పరిణామాలు పరిశీలిస్తే? ఉదయభాను వైసీపీని వీడటం ఖాయమనే వాదనే వినిపిస్తోంది. ఆయన ముఖ్య అనుచరులు అంతా వైసీపీని వీడి టీడీపీలో చేరిపోయారు. ప్రధానంగా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతోపాటు 18 మంది కౌన్సిలర్లు మంత్రి లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సమయంలో ఉదయభాను కూడా వైసీపీని వీడతారని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య వ్యాఖ్యానించారు. దీంతో ఉదయభానుపై ఊహాగా నాలకు బలం చేకూరినట్లైంది. ఇక ఉదయభాను నిజంగా వైసీపీని వీడతారా? ఒక వేళ వైసీపీకి బైబై చెప్పేస్తే ఏ పార్టీలో చేరతారనేది ఆసక్తి రేపుతోంది. టీడీపీలో ఎమ్మెల్యే సీటు ఖాళీ లేకపోవడం, ఆ స్థానంలో బలమైన నేత ఉండటంతో ఉదయభాను ప్రత్యామ్నాయంగా జనసేన వైపు చూస్తున్నట్లు చెబుతున్నారు. మెగాస్టార్ చిరంజీవితో ఉదయభానుకి మంచి సంబంధాలు ఉన్నాయం టున్నారు. పైగా ఇద్దరూ ఒకే సామాజికవర్గం కావడంతో ఉదయభాను జనసేనలో చేరే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్‌తో సంప్రదింపులు జరుగుతున్నట్లు చెబుతున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలోనే ఉదయభాను జనసేనలోకి ఎంట్రీ ఇస్తారని అంటున్నారు. ఇక ఆయనకు జనసేనలో సముచిత స్థానం కల్పిస్తారనే టాక్ కూడా వినిపిస్తోంది. సమర్థుడు, సీనియర్ అన్న కారణంగా ఉదయభానుకు జనసేన ఎన్‌టీఆర్ జిల్లా అధ్యక్ష పదవి ఇస్తారని అంటున్నారు. వైసీపీకి రాజీనామా చేయకుండానే జనసేనలో ఆయనకు పదవులు రిజర్వు కావడం పొలికల్ సర్కిల్స్‌లో చర్చకు దారితీస్తోంది.

## పోర్ట్ బ్లెయిర్ పేరు మార్పును స్వాగతిస్తున్నా

### పవన్‌కల్యాణ్



**అమరావతి -సూర్య వాస్తవం:** అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్‌బ్లెయిర్‌ను "శ్రీ విజయపురం"గా మార్చాలన్న కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతి స్తున్నట్లు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. పాశ్చాత్య దేశాల బానిసత్వ మూలాలకు, వలసవాద పాలనకు గుర్తుగా ఉన్న పేరును తీసేయడం భావితరాలపై వలసవాద విధానాల ప్రభావం పడకుండా ఉండటానికి ఉపయోగ పడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు.

## దళిత మహిళ పై దాష్టీకం

### -కుమారుడు కులాంతర వివాహం చేసుకున్నాడని కరెంటు స్తంభానికి కట్టేసి తల్లిపై దాడి

**ఆదోని-సూర్య వాస్తవం**



కర్నూలు జిల్లా లో అమానుషం చోటు చేసుకుంది. సభ్య సమాజం తలదించు కునేలా ఓ తల్లిని కరెంటు స్తంభానికి కట్టేసి చిత్రవధ చేశారు. కుమారుడు కులాంతర వివాహం చేసుకున్న నేరానికి యువతి తరపున వారు అమానుషంగా ప్రవర్తించారు. కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామంలో గురువారం రాత్రి ఈ సంఘటన చోటు చేసుకుంది. కల్లుకుంట గ్రామానికి చెందిన దళిత ఈరన్న అదే గ్రామానికి చెందిన రజక యువతిని ప్రేమించి ఈ ఏడాది ఫిబ్రవరిలో కులాంతర వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి యువకుడి కుటుంబం గ్రామంలో నివసించడం లేదు. నాలుగు రోజుల క్రితం యువకుడి తల్లి, సోదరుడు గ్రామానికి వచ్చారనే సమాచారం తెలుసుకున్న అమ్మాయి కుటుంబ సభ్యులు గురువారం రాత్రి యువకుడి తల్లిపై దాడి చేశారు. అనంతరం కరెంటు స్తంభానికి కట్టేసి చిత్రవధ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని యువకుడి తల్లిని విడిపించారు. ఆమె ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన పదిమందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నిరంజన్రెడ్డి తెలిపారు.

## దళిత మహిళపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### - డీహెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు ఆర్.గురుదాస్ డిమాండ్



**పత్తికొండ టౌన్-సూర్య వాస్తవం:** కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామంలో దళిత మహిళ గోవిందమ్మ కుమారుడు ఈరన్న అదే గ్రామానికి చెందిన చాకలి నాగలక్ష్మి వీరిద్దరూ గత ఆరు నెలలుగా ప్రేమించుకుంటున్నారు వివాహం చేసుకున్నారు వారిద్దరు మేజర్లే కావడం వల్ల అమ్మాయి వారి పెద్దలు మీరు ఊర్లో ఉండకూడదు అని చెప్పడం ద్వారా వారిద్దరూ బెంగళూరులో తలదాచుకుంటూ ఈరన్న తల్లి తమ్ముడు అక్కడ బతకలేక తిరిగి స్వగ్రామమైన కలుగుట్ల గ్రామానికి వచ్చి ఎవరి కంటపడకుండా వారు దాక్కొని తిరుగుతుండగా వారిని గమనించినటువంటి చాకలి నాగలక్ష్మి వారి పెద్దలు ఇంటికి వచ్చి నానా దుర్భసలాడుతూ ఊర్లోకి ఎలా అడుగు పెడతావని గురువారం రాత్రి 8 గంటల సమయంలో ఈరన్న తల్లి అయినటువంటి దళిత గోవిందమ్మను సినీ పక్కిలో విధంగా చంటి సినిమా తరహా గోవిందమ్మను విద్యుత్ స్తంభాలు కట్టేసి అన్యాయంగా విచక్షణ రహితంగా ప్రత్యర్థులు ఆమెపై దాడి చేయడం జరిగింది ఒకప్పుడు ఫ్యాక్షన్లో ఉన్న గ్రామం ఇప్పుడు ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టం కావున గ్రామంలో ఇకనైనా ఇలాంటి అఘైత్యాలు జరగకుండా పోలీసులు ప్రతిష్ట చర్యలు తీసుకోవాలి దళిత గోవిందమ్మ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి బాధితురాలు కుటుంబానికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు హెచ్ రంగన్న, ఎన్ రామాంజనేయులు, రాజప్ప, నరసింహులు, పరశు రాముడు, చేతివృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు కారన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## స్కూల్ ఆవరణలో శిథిలావస్థకు చేరుకున్న వాటర్‌ట్యాంక్



**పత్తికొండ టౌన్ -సూర్య వాస్తవం:** పత్తికొండ మండలంలోని చిన్నహుల్తి గ్రామం నందు ఎంపీపీఎస్ పాఠశాల ఆవరణం లో దాదాపుగా గత 30 సంవత్సరాల పాత వాటర్ ట్యాంక్ ప్రస్తుతం కూలిపోవడానికి సిద్ధంగా ఉంది.... అంతేకాకుండా ఆ వాటర్ ట్యాంక్ కిందనే విద్యార్థుల మరుగుదొడ్లు ఉన్నాయి అక్కడి విద్యార్థులు మూత్ర విసర్జనకై వెళ్లడానికి విద్యార్థులు చాలా భయాందోళన గురవుతున్నారు. విద్యార్థి తల్లిదండ్రులు కూడా ప్రధానోపాధ్యాయులు చెప్పినప్పటికీ ఆమె పట్టించుకోవడంతో తల్లితండ్రులు తమ పిల్లలను స్కూలుకు పంపించడానికి ఆందోళన చెందుతున్నారనీ ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ తెలిపారు కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఆ పాత వాటర్ ట్యాంక్ ను పాఠశాలకు విద్యార్థులకు ఇబ్బంది లేకుండా కూల్చివేయాలని ఆయన తెలిపారు లేనిపక్షంలో విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలియజేశారు.

## పవన్ కళ్యాణ్ అన్ని కులాలను సమానంగా చూస్తారు
### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి-సూర్య వాస్తవం:** జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అన్ని కులాలు సమానంగా చూస్తారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. కులాలు కలిపే ఆలోచనా విధానం జనసేన విధానమని ఆయన చెప్పారు. బలిజ విద్యా సంస్థల ఆత్మీయ సమావేశం శనివారం మధ్యాహ్నం ఓ ప్రైవేట్ హెూటల్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ అన్ని రంగాల్లో బలిజ సామాజికవర్గం రాణించాల్సి ఉందన్నారు. బలిజల్లోని పేద విద్యార్థులను చదివించడంలో మానవతా దృక్పథంతో విద్యా సంస్థల కరస్పాండెంట్ లు వ్యవహరించాలని ఆయన కోరారు. తన వంతుగా జేఎంసి ట్రస్ట్ నుంచి పేద విద్యార్థులను ఆదుకునేందుకు సాయం చేస్తామని ఆయన చెప్పారు. రాజకీయాలను తిరగరాసే శక్తి విద్యాసంస్థలు యజమానులు కు ఉందని అయన తెలిపారు. ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని రాజకీయాల్లో తనముద్ర వేసిన పవన్ కళ్యాణ్ కు తోడ్పాటు అందించి మీరంతా రాయలసీమలో జనసేన బలోపేతానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రమణ్యం , కాలేజి కరస్పాండెంట్స్ రమణ, నరసింహులు, ఎస్వీ యూనివర్సిటీ డీన్ చెంగయ్య , మహేష్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## 16 నుండి 18వ తేదీ వరకు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు

**తిరుచానూరు-సూర్య వాస్తవం:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 16 నుంచి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు సెప్టెంబరు 15వ తేదీ సాయంత్రం విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం జరుగనుంది. ఆలయంలో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా



నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పవిత్రోత్సవాలలో ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సెప్టెంబరు 16వ తేదీన పవిత్రప్రతిష్ఠ, సెప్టెంబరు 17న పవిత్ర సమర్పణ, సెప్టెంబరు 18న పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగనున్నాయి. రూ.750/- చెల్లించి గృహస్తులు (ఒకరికి ఒక రోజు ) ఈ పవిత్రోత్సవాల ఆర్జిత సేవలో పాల్గొనవచ్చు. పవిత్రోత్సవాల సందర్భంగా సెప్టెంబరు 15వ తేదీన అంకురార్పణ సందర్భంగా కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సెప్టెంబరు 16వ తేదీ అష్టదళ పాద పద్మారాధన సేవలను రద్దు చేశారు. ఆదేవిధంగా సెప్టెంబరు 16, 17, 18వ తేదీలలో కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, వేద ఆశీర్వచనం, కుంకుమార్చన, ఊంజల్‌సేవను టిటిడి రద్దు చేసింది.

## జూన్ నాటికి విజయవాడ విమానాశ్రయ విస్తరణ పనులు

(మొదటిపేజీ తరువాయి)

విజయవాడ విమానాశ్రయ అభివృద్ధి పనులు అత్యంత ప్రాధాన్యత కింద చేపడుతున్నామన్నారు. జూన్ 2025 నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఇప్పటి వరకు 52 శాతం మాత్రమే పనులు పూర్తి చేయడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు, మెటీరియల్ కొరత లేదని, అయినప్పటికీ ఆలస్యానికి కారణాలపై ఆరా తీశారు. ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా పనులు కొంతమేర మందగించాయని, వేగవంతం చేసి నిర్దేశిత సమయానికి పనులను పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. విజయవాడ విమానాశ్రయ విస్తరణలో భాగంగా నెలకొన్న భూ సమస్యలు, కోర్టు వివాదాలు, ఏలూరు కాల్వపై వంతెన నిర్మాణం, రైతులకు పరిహారం చెల్లింపు వంటి సమస్యల పరిష్కారానికి కషి చేయాలని అధికారులకు కేంద్ర మంత్రి సూచించారు. ఈ సమావేశంలో గన్నవరం విమానాశ్రయ జనరల్ మేనేజర్ రామాచారి, డైరెక్టర్ లక్ష్మీ కాంత్ రెడ్డి, గన్నవరం మండలం తహసీల్దార్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతాహి సేవ విజయవంతం చేయాలి
## కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి-సూర్య వాస్తవం:** నగరపాలక సంస్థ పరిధిలోని నాలుగు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్లను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. అన్నా క్యాంటీన్ల ప్రారంభోత్సవం పై ఇంజనీరింగ్ అధికారులు అక్షయపాత్ర నిర్వాహకులతో శనివారం కమిషనర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు అన్ని హంగులతో స్వీమ్స్ కూడలి, న్యూ బాలాజీ కాలని, ముత్యాల రెడ్డి పల్లి, ఇఎస్ఐ హాస్పిటల్ వద్ద గల అన్నా క్యాంటిన్లను ఏర్పాటు చేసామని అన్నారు. అయితే మొదటి దశలో ప్రారంభం కాలేదని, ఈ 18న రెండవ దశలో ప్రారంభించాలని ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందాయని అన్నారు. ఈ మేరకు నాలుగు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు సరిచూసుకోవాలని అన్నారు. క్యాంటిన్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రజలకు అందించే ఆహారం సరైన సమయంలో ఇచ్చేలా చూడాలని అక్షయపాత్ర నిర్వాహకులను ఆదేశించారు. ప్రారంభోత్సవానికి ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా చూడాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల నిర్వహణపై ఇప్పటికె అధికారులకు అన్ని విధులు కేటాయించామని అన్నారు. వారందరూ వారికి పనులు సక్రమంగా చేసి, స్వచ్ఛత హి సేవా కార్యక్రమం విజయవంతం చేయాలని కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, డి.ఈ. లు విజయ్ కుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, మహేష్, రాజు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు,శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, మెప్మా కృష్ణవేణి, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా... పవిత్రోత్సవాలు ప్రారంభం



**తిరుపతి-సూర్య వాస్తవం:** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు శనివారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్నపన తిరుమంజనం జరిగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 9.30 గంటల వరకు ఆలయంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర ప్రతిష్ఠ చేయనున్నారు. యాత్రీకుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాది మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునిక్రిష్ణారెడ్డి, సూపరింటెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )